


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 04 ఫిబ్రవరి 2026

పేజీలు 16




# ఏ ఆర్ డజన్ దొంగలు!

## అధికార "పాలకులకు" కాకాపట్టి అడ్డ దిడ్డ పదోన్నతులు

- నకిలీ గాళ్ళ ఆట కట్టించడంలో ఉన్నతాధికారుల దృష్టిలోపం
- ఆ అధికారుల సర్వీస్ రిజిస్టర్ పరిశీలిస్తే అంతా యాదవలే
- పత్రికల్లో వరుస కథనాలు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం
- ఇది జడ్పీలో సమానత్వపు హక్కు కోల్పోతున్న ఉద్యోగుల గాథలు

ఒకరిని మించి మరొకరు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ఎదవలు. ఏ యేటి కాయేడు ఆయా ప్రభుత్వాల్లో అధికార పాలకులను కాకా పట్టి అడ్డదిడ్డంగా పదోన్నతులు పొందారు. ఏ స్థాయిలో పదోన్నతులు పొందారంటే రెండు కళ్ళు చూడడానికి ఉన్నా కూడా లేనట్లుగా. ఆ పరీక్షలు ఉత్తీర్ణత అయిన కానట్లుగా, దొంగ సర్టిఫికెట్లు తెచ్చుకొని సిఐడి విచారణలో అడ్డంగా దొరికిన ఎంచక్కా తప్పించుకుంటూ జిల్లా కలెక్టర్లను సైతం మోసం చేస్తూ తప్పించుకుంటున్న నకిలీ గాళ్ల ఉదాంతం ఇది. వారంతా ఉన్నది ఎక్కడో కాదు మన జిల్లా పరిషత్ లోనే. ఈ నకిలీ కేటుగాళ్ల గురించి పలు దినపత్రికలు వరుస కథనాలు రాయడం అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు విచారణకు ఆదేశించడం, విచారణ అధికారులుగా అదే జిల్లా పరిషత్ కు చెందిన అధికారులను వేయడంతో సునాయాసంగా తప్పించుకుంటున్నారు ఆ ఉద్యోగులు. ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే..




షేక్షావలి డిప్యూటీ ఎంపీడీవో గా అడ్డంగా ఎదిగిపోయిన ఈ అధికారి సర్వీస్ రిజిస్టర్ ( ఎస్ ఆర్) చూస్తే కళ్ళు తిరిగి పడిపోతారు...

కళ్ళున్న ఈ సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు గుడ్డివాడట...

నకిలీ ఇంటర్మీడియట్ ఫేక్ సర్టిఫికెట్ తో దొరికిన ఉద్యోగం నుండి తొలగించబడకుండా మళ్లీ ఇప్పుడు పదోన్నతి కోసం.... హరిబాబు

అదే కర్ణాటక సర్టిఫికెట్ల కొవకు చెందిన వాడే ఈ సత్యసాయి జిల్లా మెప్మా పీడీ నాగరాజు

నాగభూషన్ రెడ్డి, అక్బర్ వలి లు ముందుగానే పదోన్నతులు పొంది తర్వాత కర్ణాటక సర్టిఫికెట్లు సమర్పించిన ఘనులు

మొదటగా ఆ ముగ్గురు... అక్రమ మార్గాన స్టెనో పదోన్నతి పొందిన టి.నాగభూషణ రెడ్డి, కే.అక్బర్ వలి, వై.షేక్షావలిలు సమర్పించిన కర్ణాటక ప్రభుత్వ టెక్నికల్ బోర్డు షార్ట్ హ్యాండ్ విద్యార్హతలు చట్టబద్ధత లేని విద్యార్హతలుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టెక్నికల్ బోర్డు కు సంబంధించిన స్టెనో షార్ట్ హ్యాండ్ విద్యార్హతలు ఖచ్చితముగా స్టెనో పదోన్నతులు పొందు సమయానికే ముందుగా టెక్నికల్ షార్ట్ హ్యాండ్ విద్యార్హత కలిగివుండాలి, అందుకు తత్సమానమైన స్టాండర్డ్ విద్యార్హతలు కలిగివుండాలి.

అనంతపురం, మేజర్ న్యూస్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్..

# జిల్లాను పురోగతి వైపు నడిపించండి..

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి. మేజర్ న్యూస్ : ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలను సాధించి, జిల్లాను పురోగతిని నడిపించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో "కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్" పై సమావేశం నిర్వహించారు. ప్రభుత్వము నిర్ణయించినట్లు ప్రతి నెల5వ తేది లోపు స్వర్ణాంధ్ర పోర్టల్ నందు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వము కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, దీ, జ గ్రేడ్ లో వున్న జిల్లా శాఖ అధికారులను వారికి సంబంధించిన శాఖలు మెరుగైన గ్రేడ్ సాధించి పురోగతి వైపు నడిపించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్య నారాయణ రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## తిమ్మమాంబ ఉత్సవాలను

# అంగరంగ వైభవంగా జరుపుకుందాం

## ఉత్సవాలను ప్రపంచానికి చాటి చెబుదాం... ఎమ్మెల్యే కందికుంట

ఎన్.పి కుంట, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మమర్రిమాను వద్ద జరగ నున్న మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగా వైభవంగా జరిపి ప్రపంచంలో గుర్తుండి పోయేలా ఏడాది నిర్వహించాలని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గూటిబైలు గ్రామం అతిథి గృహం వద్ద అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.గ్రామస్తులతో తిమ్మమాంబ ఉత్సవ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇప్పటివరకు ఈ ఉత్సవానికి ఎంత మంది హాజరవుతారు, ఈ ఉత్సవాలు ఎలా జరుగుతాయి, ఇన్నిరోజులు జరుగుతాయి అనే అంశాలపై అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అధికారులను సమన్వయం చేసుకొని ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఘనంగా జరుపుకోవాలని మీరందరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్య సాయి శత జయంతి ఉత్సవాలకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నోట తిమ్మమర్రిమానుని అభివృద్ధి చేయాలని ఆయన సంకల్పంతోనే ఈ ఏడాది ఉత్సవాలను అంగ రంగ వైభవంగా నిర్వహించి ప్రపంచంలోనే గుర్తుండి పోయేలా చేయాలన్నారు. గతంలో లాగా

మిగతా 3లో




# ఉద్యోగి పాలిట శాపం..

- ప్రభుత్వం మెడికల్ కళాశాల ఉన్నతాధికారిని పంతం..
- ఉద్యోగులంటే బలి పశువులేనా...
- ఎలాంటి అక్రమాలు చేయని వారిపై చర్యలు...
- అక్రమాలకు పాల్పడిన వారి నుంచి భారీ మామూలు

08



## కేంద్ర బిల్లుకు

# చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గం

## షర్మిలా రెడ్డి

- రెక్కల కష్టంతో పనిచేసే పేదవాన్ని కడుపు కొడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- విబిజి రాంజీ పేరును తొలగించకపోతే ఉద్యమిస్తాం
- ఉపాధి పథకానికి రాష్ట్రం 40% ఖర్చు పెట్టే సత్తా ఉందా?
- ఉపాధి లేక వలసలు వెళ్లే స్థితిగతులు తెచ్చిన ఘనత కేంద్రానిదే
- కేంద్రం నిర్ణయాలతో పల్లెలు అభివృద్ధి ఎలా జరుగుతాయి
- రూ.86వేల కోట్లు మిగిలించేందుకేనా ఉపాధి హామీకి తూట్లు
- ప్రతి ఉపాధి కూలీ మీ హక్కులను కాపాడుకోవాలి
- ఉపాధి హామీ పథకం చెక్కు పెట్టడానికే కేంద్రం కంకణం కట్టుకుంది
- కూలీలతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన అధ్యక్షురాలు షర్మిల రెడ్డి

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రెక్కల కష్టంతో పనిచేసే ప్రతి పేదవాడు కడుపు కొడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేనని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మండిపడ్డారు. శెట్టూరు మండలం, ఐదు కల్లు గ్రామంలో మంగళవారం కళ్యాణ్ దుర్గం ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర భాగంగా రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ షర్మిలారెడ్డి పాల్గొన్నారు.

మిగతా 2లో

## కొంగు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు పొడిగింపు...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్రం మీదుగా కోయంబత్తూరు–జైపూర్–కోయంబత్తూరు మధ్య నడుపుతున్న కొంగు ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 22 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.ప్రతి గురువారాల్లో కోయంబత్తూరు నుంచి జైపూర్ కు బయలుదేరే నంబర్ 06181 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 05,12,19వ తేదీల వరకు పొడిగించారు.తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారాల్లో జైపూర్ నుండి కోయంబత్తూరు కు బయలుదేరే నంబర్ 06182 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును ఈనెల 08,15,22 తేదీల వరకు పొడిగించారు.

## మురడి అంజన్నకు వెన్నతో అలంకరణ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళ వారం సందర్భంగా అంజన్నకు వెన్నతో అలంకరణ చేశారు.. స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని, కుంకుమార్చన, ఆకు పూజ, విశేషంగా అలంకరణతో ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యులు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఇరిగేషన్ అధికారులకు కోర్టు తీర్పులు, ఉన్నత అధికారులు ఆదేశాలు పట్టవా ?

### ఆర్డీవో కు విన్నవించిన గ్రామ సర్పంచ్



కుందుర్పి (మేజర్ న్యూస్) : ఉన్నత స్థాయి అధికారుల చట్టాలు కోర్ట్ ఆర్డర్లు ధిక్కరించి ఇరిగేషన్ అధికారులు పనులు చేస్తున్నారంటూ నిజవల్లి గ్రామసర్పంచ్ ప్రభాకర్ కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబుకు వినతిపత్రం అందించారు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కోసం వచ్చిన ఆర్డీఓను కలిసిన సర్పంచ్ గౌని ప్రభాకర్,గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో శ్రీమల్లేశ్వరస్వామి చెరువు కట్టపై చింతచెట్ల వేలం హక్కులు కేవలం గ్రామపంచాయతీకి మాత్రమే (పంచాయతీరాజ్ చట్టం 1994 56(1)డీ ప్రకారం) ఉన్నాయి అన్నారు.కానీ మైనర్ ఇరిగేషన్ అధికారులు వారి ఆధ్వర్యంలో వేలం వేయుటకు వేలం నోటీస్లు తోపాటు దండోరా వేయుటకు నోటీస్ ఏర్పాట్లు ఏమిటన్నారు. పంచాయతీరాజ్ చట్టానికి వ్యతిరేకంగా,కోర్టుతీర్పులు గౌరవించకుండా, పంచాయతీ వనరులు దెబ్బ తీసేవిధానం మంచిది కాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్ ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన వేలం నోటీసు పై విచారణ చేసి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్,గ్రామ ప్రజలు ఆర్డీవోకు విన్నవించారు.

## కేంద్రానికి చంద్రబాబు బిల్లుకు మద్దతు ఇవ్వడం దుర్మార్గం

›› మొదటి పేజీ తరువాయి

అనంతరం ఉపాధి హామీ కూలీలతో ఇష్టా గోష్టిగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మాట్లాడుతూ కేంద్రానికి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, టిడిపి జనసేన ఎంపీలు బిల్లుకు మద్దతు ఇవ్వడం దుర్మార్గమని ఆమె మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి 40 శాతం ఉపాధి పనులకు ఖర్చు పెట్టే సత్తా ఉందా అంటూ ఆమె ఎద్దేవా చేశారు. నిరుపేద కుటుంబాలను వలస వెళ్లే స్థితిగతులు తెచ్చిన ఘనత కేంద్రానికి దక్కుతుందని మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టి, 20 సంవత్సరాలు అయిందని, అందులో 10 సంవత్సరాలు రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో కోట్ల మందికి ఉపాధి కల్పించారని ఆమె అన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగతర్ నేత రాజశేఖర్ రెడ్డి కుల మతాల వర్గాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పట్టం కట్టారని ఆమె కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ పథకానికి జీవం పోస్తే, విదేశీ రాష్ట్రాల వాళ్ల వచ్చి మన రాష్ట్రంలో పరిశీలించడంతో ఆ ఘనత రాజశేఖర్ రెడ్డి కే దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40%తో ఉపాధి ఎలా సాధ్యమవుతుందన్నారు. గతంలో సంవత్సరానికి 500 కోట్లు ఖర్చు ఉండేదని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో ఐదు వేలకు పైగా సంవత్సరానికి ఖర్చవుతుందని ఆమె మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అనే పేరును తొలగించి, వి బి జి రాంజీ పేరును పెట్టడం వెనుక కేంద్ర ఉద్దేశం ఉపాధి హామీ పథకం చెక్కు



పెట్టడానికేనని ఆమె మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలను వి బి జి రాంజీ పేరును తొలగించకపోతే ఉద్యమిస్తామని ఆమె రచ్చబండ కార్యక్రమంలో పేర్కొన్నారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన వ్యక్తి పేరు తొలగించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఆమె తప్పు పట్టారు. బిజెపి ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలపై ఉన్న మమకారం పేద ప్రజలపై లేదని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మండిపడ్డారు. పేదవానికి ఉపాధి కల్పించి, పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100రోజుల పేదవానికి ఉపాధి కల్పించకుండా, రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పల్లెల్లో పనులను ఎలా గుర్తిస్తుందని, వాటిని పూర్తి చేయడానికి కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో ఇప్పటివరకు తెలియదని, కేంద్ర నిర్ణయాల వల్ల పల్లెలు జిల్లాలు మాయమయ్యే పరిస్థితిలు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. రాయదుర్గం ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి, వసంత్ కుమార్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, మహబూబ్ బాషా, రఫిక్, అనిల్ కుమార్, జోసెఫ్, ఉపాధిహామీ కూలీలు ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ



నార్పల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గాంధీ సర్కిల్ వరకు స్పర్శ కుష్టు వ్యాధి ర్యాలీ కార్యక్రమం డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు, దీని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు కుష్టి వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తి కృషి చేస్తున్నామని ఈ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వనరులను వినియోగించుకుంటూ ఇదే సమయంలో కుష్టి వ్యాధి సోకిన వారి పట్ల మేము ఎలాంటి వివక్షత ప్రదర్శించము ఇతరులు కూడా అలాంటి వివక్షత ప్రదర్శించటాన్ని అంగీకరించము మేము విడిగాను సమిష్టిగాను కృషిచేసి పూజ్యబాపూజీ ఆశించినట్లుగా సమాజం లో కుష్టు వ్యాధిగ్రస్తులు పట్ల ఉన్న వివక్షను చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జనజీవన స్రవంతిలో తీసుకోవడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని తెలియజేశారు అదేవిధంగా గాంధీ సర్కిల్ నందు ప్రతిజ్ఞ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పీహెచ్ఎన్ జైనవి సూపర్వైజర్ అక్కులప్ప సి.కే రాముడు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## పంట నమోదు తప్ప నిసరిగా చేసుకోవాలి



తాడిపత్రి, మేజర్ న్యూస్: పంట నమోదు తప్ప నిసరిగా చేసుకోవాలి అని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి అన్నారు. తేరన్నపల్లి గ్రామం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమమునకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి హాజరు అయ్యారు. రబీ పంటలకు సంబంధించిన ఈ-పంట నమోదును పరిశీలిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన పంటలన్నీ పంట నమోదు వేగవంతం చేయాలని తెలియజేశారు. పప్పు శనగ పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ వంశీ , తాడిపత్రి మండల వ్యవసాయాధికారి ఎం.ఆంజనేయులు , వి.ఎ.ఎ అనిల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## సుజలాన్ కంపెనీలో బ్యాటరీ చోరీ

### రూ.3.28లక్షల నగదును రికవరీ చేసిన పోలీసులు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక సుజలాన్ గాలిమర్ల కంపెనీలో గత డిసెంబర్ నెల 21వ తేదీ 83 రీఛార్జ్ బ్యాటరీలు చోరీ జరిగాయని సూపర్వైజర్ రామలింగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శివ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి, 83 బ్యాటరీల దొంగతనం కేసులో రూ.3.28లక్షలు రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ శివ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సుజలాన్ కంపెనీలోపని చేస్తున్న ఆవులన్న గ్రామానికి చెందిన రమేష్, శిర్పి గ్రామానికి చెందిన రాజశేఖర్ గాలిమర్ల ఆఫీసులో పనిచేస్తూ, ఆఫీసులోని (రీఛార్జ్ కు వాడే బ్యాటరీలు) 83 బ్యాటరీ చోరీ చేయడం జరిగిందని, వారి దగ్గర నుంచి మంగళవారం బ్యాటరీలు సంబంధించిన రూ.3.28నగదును రికవరీ చేయడం జరిగిందని, ఈ రికవరీ నగదును కోర్టుకి సబ్మిట్ చేస్తామని ఎస్ఐ శివ తెలిపారు.





## కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మైనింగ్ మాఫియా

**అనుమతులు ఉన్న లేకున్నా అధికారం ఉంటే చాలు తవ్వకాలు చురు**

**అధికారుల అండతో చెలరేగిపోతున్న మైనింగ్ మాఫియా**

**- ఆదాయమే అంతిమ లక్ష్యం - గనిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు**

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దదూరు మండలంలోని కొండపల్లి గ్రామ సమీపం వద్ద భూగర్భ గనిలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు తమ్మినేని చరణ్ శ్రీనివాస్ పేర్లమీద ఉన్న రిజిస్టర్ అయిన సర్వే నంబర్లు 699 698 తదితర వాటిలోని భూముల్లో స్వరంగం తవ్వి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి భూగర్భ నుంచి డాల్మెంట్ ఖనిజాన్ని తరలిస్తున్న సందర్భంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది కణజాన్ని పగులు తరలిస్తే కొందరు నిక్కాచి అధికారులు కన్ను పడుతుందేమో అని ఉద్దేశంతో కార్మికులను ప్రాణాలను పణంగా పెట్టి రాత్రి వేళలో అక్కడ ఖనిజాన్ని వెలుగుతీస్తున్న కళ్లకు గంతలు కట్టినట్లు కొందరు అధికారులు పొందులేని సమాధానంతో కాలం వెళ్ళ దిస్తుండటం సమావేశం పాత వాటిని అమర్చిన కలుగును పేర్చిన డివిజన్ స్టిక్స్ పేరడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని బహిరంగ చర్చ నడుస్తున్న స్టిక్స్ కాదు కుక్కే తెగిపోవడం వల్ల బకెట్లోని డెవలప్మెంట్ రాళ్లు మీద పడి గాయమైనట్లు కార్మికులు అధికారులు చెబుతుండడం గమనార్హం ఈ ప్రమాదంలో కొండేపల్లి కి చెందిన బోయ అనిల్ గొల్ల నరేష్ కాళ్ల వద్ద గాయమైనట్లు సమాచారం

## వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం 2026 సంవత్సరం డైరీను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మంగళవారం తన చాంబర్ లో జెడిఏ రవికుమార్, వ్యవసాయ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో రైతులకు.. మెరుగైన సేవలు అందించి.. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను రైతులకు వేగవంతంగా చేరవేసి.. అరే అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట రాముడు, ప్రధాన కార్యదర్శి వెంకట కుమార్, కోశాధికారి శ్యామ్ సుందర్ రెడ్డి, సభ్యులు సోమ శేఖర్ ,చిన్నమ్మ, శ్రీనాథ్ రెడ్డి ,శేఖర్ రెడ్డి,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 110 సంవత్సరాల వృద్ధురాలు మృతి



కుందుర్పి(మేజర్ న్యూస్): మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామానికి చెందిన హోసూరు లక్కక్క(110) మంగళవారం మృతి చెందింది.110 సంవత్సరాలు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా తనపని తాను చేసుకుంటూ న్న హోసూర్ లక్కక్క మృతి చెందింది.

## వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని హుసేనాపురం గ్రామ పరిధిలో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మంగళవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే నిబంధనలు పాటించని వాహనదారులు కు ఎం.వీ.ఐ చలానా విధించినట్లు సీఐ. శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- జిల్లా మలేరియా అధికారి డి ఓబులు**

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : గ్రామాల్లో ఎక్కడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి డి ఓబులు, అసిస్టెంట్ మలేరియా అధికారి కె గిరిధర్ రెడ్డి తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి డి ఓబులు గ్రామాల్లో ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయా అని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదుడు వాపు, బోదకాలు వ్యాధి నివారణ, వాటి చికిత్స పట్ల సమగ్ర అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే చేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో ముందస్తు అవగాహన కల్పిస్తే



రోగాలు దరి చేరవని గుర్తు చేశారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎం వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి నమోదు చేసిన రక్త నమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ కు పంపాలని చెప్పారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, స్టాఫ్ నర్స్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డులు పొందినందుకు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్దార్ వలి, గ్రామ సర్పంచ్ మోనాలిసా, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్వైజర్ సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో...

**మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ క్విజ్ 2026 గోడపత్రాల ఆవిష్కరణ**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ క్విజ్ 2026 గోడపత్రాలను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ఏ. కోరి, మై భారత ప్రతినిధి బిసాటి భరత్, రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. పతికి రమేష్ నారాయణ ఆవిష్కరించారు. యువతలో ఆర్థిక అవగాహనను పెంపొందించి, వికసిత భారత్ లక్ష్య సాధనలో వారి సృజనాత్మక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం యువతకు దేశ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అరుదైన అవకాశం అని ఆయన అన్నారు. మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ క్విజ్ 2026 ద్వారా యువతకు యూనియన్ బడ్జెట్ 2026--27 పై లోతైన అవగాహన కల్పించడంతో పాటు, గౌరవనీయులైన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ తో ప్రత్యక్షంగా పరస్పర చర్యకు అపూర్వ అవకాశం లభిస్తుందని ఆయన తెలియజేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డా. మంసుఖ్ మాండవియా మార్గదర్శకత్వంలో మై



భారత్ ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. మై భారత్ ప్రతినిధి బిసాటి భరత్ మాట్లాడుతూ, 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఫిబ్రవరి 3 నుండి 17, 2026 వరకు మై భారత్ పోర్టల్ ద్వారా ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతకు వికసిత భారత్ బడ్జెట్ 2026లోని ఎనిమిది ప్రధాన అంశాలపై వ్యాసాలు సమర్పించే అవకాశం లభిస్తుంది. అత్యుత్తమ ఆలోచన లు, వినూత్న ప్రతిపాదనలు అందించిన యువతకు ప్రధానితో సంభాషించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. ఈ సువర్ణావకాశాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ ఎస్. ఏ. కోరి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కురుబ జయ మారుతి, సి.యూ.ఏ.పి అధ్యాపకురాలు డా. ఓ. ప్రణతి, ఏక్ పేడ్ మా కె నామ్ అంబాసడర్ ఎస్. నవాని, మై భారత వాలంటీర్ ధోనీ, జోహా పాల్గొన్నారు.

## రక్తహీనత నిర్మూలనపై అవగాహన

**రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లి రక్తహీనత వలన పుట్టబోయే పిల్లలపై అనేక పరిణామాలు ఏర్పడే అవకాశం ఉందని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలలో కలిగే రక్తహీనతకు కారణాలు, వాటి నివారణ మార్గాలపై ఆశాలకు అవగాహన కల్పించారు. రక్తహీనత లోపం వలన పిల్లల్లో ఎదుగుదల లోపం, తక్కువ బరువుతో జన్మించడం, మృత శిశువుకు జన్మనివ్వడం లాంటివి చోటు చేసుకుంటాయని సూచించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 2 సంవత్సరాల నుంచి 19 ఏళ్ల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆశాలు ఈ కార్యక్రమం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు జి. శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, రమేష్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతప్ప స్వామి దేవాలయం స్థలమును పరిశీలించిన తహసిల్దార్



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా, హొన్నూర్ గ్రామంలో ఉన్న పోతప్ప స్వామి దేవాలయం స్థలం యొక్క పొజిషన్ గురించి బొమ్మన హాల్ మండల తహసిల్దార్ మునివేలు మంగళవారం పరిశీలించారు. పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా దర్గా హొన్నూరు మాజీ సర్పంచ్ వై కేశప్ప, వి ఎల్ రామాంజినేయులు, వి నాగప్ప, వి నాగరాజు, పెన్నప్ప, దేవాలయం పూజారి కుటుంబ సభ్యులు విఆర్ఓ రామన్న కలిసి విషయంపై చర్చించడం జరిగిందని వారు తెలిపారు.


## మిరప కోత దశలో మెలుకువలు పాటించాలి

**పాల్తూరు, ఉండబండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం**



విడపనకల్, మేజర్ న్యూస్ : మిరప కోత దశలో ఉందని, ప్రస్తుతం పంటకు నీటి తడులు అందిస్తే కాయలు రాలిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని పాల్తూరు, ఉండ బండ గ్రామాల్లో మంగళవారం ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ రైతు నాగభూషణ పొలాన్ని సందర్శించి కోత దశలో ఉన్న మిరప పంటలో అనుసరించాల్సిన మెలుకువలపై అవగాహన కల్పించారు. జొన్న పంట కూడా కోత దశలో ఉందని, ఎకరాకు 15 నుంచి 20 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు పండించిన జొన్న దిగుబడులు కొనుగోలు చేస్తారని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన అంగన్వాడి కేంద్రానికి నిధులు మంజూరు చేయండి



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దర్గా, హొన్నూరు పంచాయతీ వన్నళ్లి గ్రామంలో అర్ధాంతరంగా ఆగిపో యిన అంగన్వాడి భవనానికి నిధులు మంజూరు చేసి వెంటనే మరమ్మతులు చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదు అంగన్వాడి కేంద్రం లేక పోవడంతో గ్రామంలో ఉండే వేరే చోట కమ్యూనిటీ భవనంలో అంగన్వాడి కేంద్రాన్ని వేస్తున్నారని వారు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ఆగిపోయిన అంగన్వాడి కేంద్రాన్ని పునర్ ప్రారంభించి విద్యార్థులకు సమస్య రాకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు. టిడిపి నాయకులు కే పి వన్నూరు స్వామి, టిడిపి యూత్ లీడర్ వాల్మీకి రామస్వామి, యుగంధర్, లింగరాజు, తదితరులు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.

**తిమ్మమాంబ ఉత్సవాలను**

# అంగరంగ వైభవంగా జరుపుకుందాం

▸▸ మొదటి పేజీ తరువాయి



రహదారి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేయడం వసతులు కల్పించడంలో మంచి గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ విచ్చేసిన భక్తులకు ఎలాంటి అన్నదాన సౌకర్యాలు లేకపోవడం తో ఇబ్బందులుపడ్డారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తానే హాజరైన భక్తులకు, పర్యాటకులకు అన్నదాన ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి, ఆర్డీవో వివిఎస్ శర్మ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, డి ఎల్ డి వో వెంకటరత్నం, తాసి ల్దార్ దేవేందర్ నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిపో మేనేజర్ మైనుద్దీన్, డిప్యూటీ డిఎంహె చ్ఓ నాగేంద్ర నాయక్, సిడిపిఒ రాధిక, డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**మృగ జంతువుల నుండి**

# ప్రజలను రక్షించండి

**ఆలం వెంకట నరసానాయుడు**



నార్పల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో నిన్న ఒక్కరోజే ముగ్గురు రైతులు గాయపడ్డారని, ఇప్పటివరకు దాని ఆచూకీ తెలియకపోవడంతో బొందలవాడ గ్రామ రైతులే కాకుండా పరిసర గ్రామాల రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని వీలైనంత త్వరగా ఆ మృగాన్ని కనిపెట్టి బంధించి,రైతులను ప్రజలను కాపాడాలని బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులుతో కలిసి ఇఖీమా శివరామ్ ని ఆలం వెంకట నరసా నాయుడు, బొందలవాడ పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తో కలిసి వారి కార్యాలయం లో వినతిపత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇఖీమా గారు అటవీ శాఖ నుండి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రస్తుతము తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారని ప్రజలు ధైర్యంగా,అప్రమంతంగా ఉండాలని తెలియజేసారు. ప్రజలను అప్రమత్రత చెయ్యడం లో బొందలవాడ గ్రామ పంచాయతీ వారి చొరవను ఇఖీమా గారు అభినందించారు.

## ఉదిరిపికొండ గ్రామంలో "పొలం పిలుస్తుంది"

**అగ్రికల్చర్ ఆఫీసర్ శుభకర్..**



కూడేరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని మంగళవారం ఉదిరిపికొండ గ్రామం యందు మండల వ్యవసాయ అధికారి ఏవో శుభకర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని, రబీ పంటల సాగులో తీసుకోవలసిన మెలకువలు గురించి అవగాహన పొందారు. ఈ సందర్భంగా రైతులకు సూక్ష్మ పోషకాలు మైక్రోన్యూట్రింట్స్,పంటల ఎదుగుదలలో పోషించే కీలక పాత్రను వివరించారు. ముఖ్యంగా వేరుశనగ పంటలో జిప్సం వినియోగం ఎంత ముఖ్యమో, సరైన మోతాదులో వాడినట్లయితే దిగుబడి మరియు గింజ నాణ్యత మెరుగుపడుతుందని తెలియజేశారు. అలాగే రైతులు తప్పనిసరిగా అపఫర్ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తద్వారా ప్రభుత్వ పథకాలు, రాయితీలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందని సూచించారు. పీఎం-కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం, అర్హతలు, నమోదు విధానం గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు..

## వర్షాదారిత ప్రాంత అభివృద్ధి పథకంపై అవగాహన

### స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలన్నదే లక్ష్యం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వర్షాభావం, కరువు కాటకాలకు నిలయమైన అనంతపురం జిల్లాలో వర్షాధార ప్రాంతా అభివృద్ధి పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఏడిఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని రాకెట్లలో ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయమే కాకుండా వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, వర్మీ కంపోస్ట్ లాంటి పద్ధతులు అవలంబించి వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ పట్ల రైతులకు వివరించారు. యాప్ ద్వారా వ్యవసాయానికి సంబంధించి సలహాలు, సూచనలు, మార్కెటింగ్ సలహాలు, మార్కెట్ ధరలు, రైతుకు స్వతహాగా ఈ పంట నమోదు సౌలభ్యం తదితర విషయాల పట్ల దిశా నిర్దేశం చేశారు. ప్రతి రైతు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని, గ్రామంలో వంద మంది రైతు మొబైల్లలో యాప్ ను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, ఎంపీఈఓ రామ్మూర్తి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయండి

### పెట్రోల్ బంక్ నిర్వాహకులతో అర్బన్ సీఐ జయానాయక్




రాయదుర్గం, మేజర్ న్యూస్: రోడ్డు భద్రతను బలోపేతం చేసే దిశగా " నో హెల్మెట్.. నో పెట్రోల్ " నిబంధనను కఠినంగా అమలు చేయాలని అర్బన్ సీఐ జయానాయక్ పెట్రోల్ బంకుల యజమానులకు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని అన్ని పెట్రోల్ బంకుల యజమానులకు, సిబ్బందికి మంగళవారం ఆయన మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలు నడిపే వారికి ఇంధన సరాఫరా చేయరాదని స్పష్టం చేశారు. అనంతరం పెట్రోల్ బంకుల వద్ద అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడడమే ఈ నిబంధనల ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. కావున వాహనదారులతో పాటు పెట్రోల్ బంకు యజమానులు ఈ నిబంధనలు తప్పని సరిగా పాటించి, పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## " విశాఖ రైల్వే జోన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక.."




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం కేంద్రంగా రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సంబంధిత ఉన్నతాధికారులు రైల్వే బోర్డుకు నివేదించారు. అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు... దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో పనిచేసేందుకు రైల్వే సిబ్బంది అనూహ్య స్పందన కనబర్చారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసేందుకు 398 మంది ఆప్షన్ ఇవ్వగా, విద్యుత్-2,013, సిగ్నల్, టెలికాం-430, అకౌంట్స్-238, సెక్యూరిటీ-175, మెడికల్-132, పర్సనల్-856, ఆపరేటింగ్-826, కమర్షియల్-408, మెకానికల్ విభాగానికి అత్యాధికంగా 2,836, సాధారణ పరిపాలన-185, స్టోర్స్-459, గణాంకాలు, వెహికల్ డ్రైవర్ పోస్టులకు ఒక్కరూ కూడా ఆసక్తి కనబరచలేదు. కాగా భద్రతా విభాగంలో పనిచేసేందుకు కేవలం ఒకే ఒక్కడు ఆప్షన్ ఇవ్వడం గమనార్హం. మొత్తంగా 8,957 మంది సిబ్బంది దక్షిణ కోస్తా రైల్వే జోన్ లో పనిచేసేందుకు తమ తమ ఆప్షన్ లను ఇచ్చారు. మొదటి ప్రాధాన్యత కేటగిరీలో 76 మంది, రెండో ప్రాధాన్యత కేటగిరీలో 34 మంది, మూడో ప్రాధాన్యత కేటగిరీలో అత్యధికంగా 455 మంది ఉద్యోగులు ఆప్షన్స్ దాఖలు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

### కేటాయించిన లక్ష్యం మేరకు

## ఉపాధి పనులను చేపట్టాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఉపాధి హామీ పనులను కేటాయించిన లక్ష్యం మేరకు చేపట్టాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), జిఎస్డబ్ల్యుఎస్, ఉపాధి హామీ, పట్టాదారు పాసుపుస్తకాలు, పీఎం సూర్యఘర్ యోజన, ఏపిఎంఐపి, హౌసింగ్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద డైలీ లేబర్ టర్నవుట్ మరింత పెంచాలన్నారు. ఉపాధి పనులను ఎంపిడిఓలు క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలన్నారు. యావరేజ్ వేజ్ 282 రూపాయలు ఉందని, వేజ్ నమోదు పెంచాలన్నారు. లేబర్ బడ్జెట్ ను లక్ష్యం మేరకు చేరుకోవాలని, 100 రోజుల హౌస్ హోల్డ్ లకు సంబంధించి లక్ష్యం పూర్తి చేయాలన్నారు. 90 రోజుల హౌసింగ్ కి సంబంధించి ఇంకా 1,24,439 మ్యాన్ డేస్ పూర్తి చేయాల్సి ఉందని, ఉపాధి ఏపీఎంలు హౌసింగ్ ఏఈలతో సమన్వయం చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. పశువుల షెడ్ లకు సంబంధించి 1,264 మంజూరు కాగా, ఇప్పటివరకు 950 గ్రౌండ్ చేసి 540 పూర్తి చేశారని, 360 పెండింగ్ ఉన్నాయని, వాటిని గడువులోపు పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఫారంపాండ్ లకు సంబంధించి 4,508 మంజూరుకాగా, 430 గ్రౌండింగ్ కాగా, మిగిలినవి వేగంగా గ్రౌండింగ్ చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. వ్యక్తిగత సోక్ పిట్లకు సంబంధించి మంజూరైన వాటిని గ్రౌండింగ్ చేయాలన్నారు. ప్లాంటేషన్ కు సంబంధించి మొరింగ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను లక్ష్యం మేరకు చేపట్టాలని, ప్రతి రోజు సర్వే చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలు దృష్టి పెట్టి సర్వే చేయించాలని, పెండింగ్ ఉన్నచోట వెంటనే సర్వే మొదలు పెట్టాలని




ఆదేశించారు. సిటిజన్ ఈకేవైసీ సర్వేకి సంబంధించి 1,40,366 పెండింగ్ ఉందని, వెంటనే చేపట్టాలన్నారు. అక్షర ఆంధ్రకు సంబంధించి అటెండెన్స్ రిపోర్ట్ లో యల్లనూరు, బొమ్మనహాల్, బెలుగుప్ప, తదితర మండలాలు వెనుకబడి ఉన్నాయని, పూర్తి స్థాయిలో నమోదు అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని 7 నియోజకవర్గాల పరిధిలో 14 గ్రామాల్లో ఫిబ్రవరి నెలకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలను షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేయాలని ఆర్డీఓలను, తహసీల్దార్లను ఆదేశించారు. ఫిబ్రవరిలో ఇవ్వలేకపోతున్న వాటిని వచ్చే నెలలో పంపిణీ చేస్తామని రైతులకు తెలపాలని, జాగ్రత్తగా తనిఖీ చేసుకుని పంపిణీ కోసం ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పీఎం సూర్యఘర్ యోజన పథకం కింద మోడల్ గ్రామలుగా రాప్తాడు, యాడికి, నార్పల, కంబదూరు, ఉరవకొండ మండలాల్లో 5 గ్రామాలను ఎంపిక చేయగా, అందులో 757 సర్వీసులు రిజిస్టర్ కాగా, 112 వాటికి సబ్సిడీ పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన వాటికి సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ కి సంబంధించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మార్చి నాటికి జిల్లాలో 16,072 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యం విధించడం జరిగిందని, లక్ష్యం మేరకు ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, మండలాలకు సంబంధించి ఈ వారం 1,102 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉందని, కానీ 28 ఇళు మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ప్రతివారం కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయడంపై అధికారులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జడ్పి డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జిఎస్డబ్ల్యుఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఆలీ ఆర డజన్ దొంగలు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ స్టెనో విద్యార్హతల జినైనెస్ సర్టిఫికెట్స్ పై సంబంధిత అధికారులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టెక్నికల్ బోర్డు వారి ధృవీకరణ పత్రము (జెన్యూనేనెస్ సర్టిఫికెట్ ఇష్యూడ్ బై ఏపీ ప్రభుత్వం) పదోన్నతి ఇచ్చుసమయానికే ఖచ్చితంగా వుండివుండాలి. కానీ పై అక్రమ పదోన్నతులు పొందిన ఉద్యోగులైన టి.నాగభూషణ రెడ్డి, కే.అక్బర్ వలి, వై.షేక్షావలి 19-6-2015 న "జడ్పీ లో భోగస్ జోరు", " జడ్పీ లో దుమారం" అను రెండు కథనాలు అప్పట్లోనే పలు ప్రముఖ దినపత్రికలు రాశాయి.



సీనియర్ అసిస్టెంట్ ప్యానల్ లిస్టులో ఇలా గుడ్డివాడిగా...




వార్తల పై స్పందించిన జెడ్పి అధికారులు వారికి మెమో ఇచ్చిన తరువాత మాత్రమే అప్పటికప్పుడు కర్ణాటక స్టెనో విద్యార్హతల జినైనేస్ సర్టిఫికెట్స్ ను 31-7-2015 వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయమునకు అందజేసి దొంగతనం చేసి తాము దొంగలు కాదు అన్నట్లుగా వ్యవహరించి మరో ప్రమోషన్ కొరకు 2021 వ సంవత్సరములో కర్ణాటక షార్ట్ హ్యాండ్ సర్టిఫికెట్స్ ఆంధ్రప్రదేశ్ షార్ట్ హ్యాండ్ సర్టిఫికెట్స్ కు సరిసమానము అన్నట్లుగా వీరికి వీరే అక్కడి ఉన్నతాధికారులను మై మరిపించి ఆయా సంవత్సరములలో పదోన్నతులు పొందియున్నారు. ఎక్స్పర్ట్ కమిటీ తేది: 11-07-2012 న ఇచ్చిన ఈక్వలెన్స్ ప్రకారము తీసుకున్న కూడా 10 సంవత్సరములకు ముందే సీనియర్ స్టెనోగా అక్రమ అడ్డదిడ్డమైన పదోన్నతి పొందినారు అన్నది స్పష్టంగా తెలుస్తోంది. అంటే 2001 వ సంవత్సరములోనే అక్రమంగా పదోన్నతి పొందినారు ఈ ప్రబుద్ధులంతా. వీటిపై సీఐడి, విజిలేన్స్ విచారణ కూడా జరుగుతూ వున్నది ఏళ్ల తరబడి. మీరు మాత్రం ఏకంగా డిప్యూటీ ఎంపీడీవోలుగా, అడ్మినిస్ట్రేషన్ అధికారులుగా అలా అలా అడ్డమైన సర్టిఫికెట్లతో నిజాయితీ ఉద్యోగుల సమాన హక్కులను కలరాసి ఎదిగిపోయారని చెప్పక తప్పడం లేదు. ఈ ముగ్గురిలో మరీ ముఖ్యంగా షేక్షావలి. ఇతని సర్వీస్ రిజిస్టర్ ఉన్నతాధికారులు కూడా పరిశీలించకుండా ఆయన వద్దే ఉంచుకున్నారు. ఆ ఎస్ ఆర్ ను నిజాయితీ ఏ ఉన్నతాధికారి అయినా ఒకసారి పరిశీలిస్తే అందులో స్పష్టంగా టెన్త్ టిసి, మార్స్ కార్డు లో వేరువేరుగా జనన ధ్రువీకరణ తేదీ ఉండడం, టెన్త్ టిసి పక్కా నకిలీది అని అనుమానాలు ఉండడం విశేషం. ఇదే కాక ఇతని అకౌంట్ టెస్ట్ 1, 2 ఉత్తీర్ణత సాధించినట్లు గా అధికారులు చెబుతున్నారు అయితే ఎప్పుడు ఉత్తీర్ణత సాధించారు ఎప్పుడు పదోన్నతులు పొందారు అని అడిగితే మాత్రం అక్కడి ఉన్నతాధికారుల సైతం నీళ్లు నములుతూ ఉండడం విశేషం. దీన్ని పట్టి చూస్తే అవినీతి నకిలీగాళ్లను ఇక్కడి జిల్లా పరిషత్ లోని సీఈఓ, డిప్యూటీ సీఈవోలు ఏ మేరకు వెనకేసుకొస్తున్నారో ఇట్టే తెలిసిపోతుంది.

### కళ్ళు ఉన్న లేనట్లుగా అలా అలా పదోన్నతులు

ఇంక్రిమెంట్లు చెన్నె కొత్తపల్లి ఎంపీపీలో పనిచేస్తున్న రమేష్ బాబు దృష్టి వికలాంగుడట ( దొంగ). సదరు ఉద్యోగి సీనియార్టీ జాబితా నందు కూడా అదే పొందపరిచాడు. అది కూడా ఈ సీనియర్ అసిస్టెంట్ కు సంబంధించి 01-09-201 నుండి 31-08-2025 వరకు తయారుచేసి సమర్పించిన సీనియార్టీ లిస్టులో. ఈ ఉద్యోగి గతంలోనే జిల్లా పరిషత్ కు సంబంధించి యూనిట్ ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. అది కూడా ఎలాంటి కళ్లద్దాలు లేకుండా పేపర్లో ఉన్నది చదివి మరి అక్కడున్న అధికారులు అందరినీ విస్మయానికి గురి చేశాడు. 45 సంవత్సరాల వయసులో అల్లంత దూరాన ఉన్న బ్యాలెట్ పేపర్ ను పెట్టి చదవడం ఈ అధికారికే సొంతం. అలాంటి వ్యక్తి కళ్ళు ఉన్న లేనట్లుగా ఇక్కడి జిల్లా ఉన్నతాధికారులను గుడ్డివాళ్లను చేశాడు.

### నకిలీలో ఈ హరి బాబుకే బాబు...

ఇంటర్మీడియట్ ఫేక్ సర్టిఫికెట్లు సమర్పించి అడ్డంగా సిఐడికి ఏ అధికారి జిల్లా పరిషత్ లో దొరికాడబ్బా అని ఎవరిని అడిగినా ఇట్టే చెప్పేస్తారు ఆయన హరిబాబు అని మన జిల్లా పరిషత్ లో. 09-08-2006లో జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందేందు కోసం నకిలీ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు సమర్పించి దొరికిపోయాడు. అయితే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాల్సిన ఈయనను రికార్డ్ అసిస్టెంట్ గా రివర్షన్ ఇచ్చి సరిపుచ్చారు. వాస్తవానికి ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి, మోసగించి నైతిక దౌష్టమునకు, ప్రభుత్వ ధన దుర్వినియోగమునకు పాల్పడినందుకు సర్వీస్ నుండి తొలగించకుండా మళ్ళీ ఇప్పుడు పదోన్నతి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.

అదేదో సామెత చెప్పినట్లుగా ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే మరొకడు పండగ చేసుకుందాం రారా అని పిలిచినట్లుగా జిల్లా పరిషత్ లో నిజాయితీ ఉద్యోగుల హక్కులను కలరాస్తూ ఈ నకిలీ గాళ్లు కేటుగాళ్లు రాజ్యం యేలుతున్నారన్నది సూ స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి వారందరీ ఎస్ఆర్ ను పరిశీలిస్తే ఈ కేటుగాళ్ల ఆట కట్టించిన వారు అవుతారని పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్‌కు రిషి విద్యాలయ పాఠశాల

# ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్కు రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు అని, ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 80మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు అని తెలిపారు. ఉత్కంఠ భరితంగా సాగిన పోటీల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారన్నారు. ఈ ఎంపికల్లో రిషి విద్యాలయ నుంచి 7వ తరగతికి చెందిన కె. ధర్మేంద్ర రెడ్డి, పి షణ్ముఖ్ కుమార్ రెడ్డి, ఎం ధరణేష్ రెడ్డి, సిరి ఎస్ వి, దక్షా ఎల్, ఏ హర్షిత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యినశీదుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి విజయాలు రిషి విద్యాలయ మరెన్నో సాధిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సి ఏ ఓ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు రాణించేలా రిషి విద్యాలయ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేస్తే రాష్ట్ర స్థాయిలో మంచి విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఓ రంగారెడ్డి , ఉపాధ్యాయులు, పిఇటి గణేశ్ ను ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని "ఆల్ ది బెస్ట్" అని తెలిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన



**నల్లమాడ , మేజర్ న్యూస్:** నేడు నల్లమాడ మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పర్యటించనున్నట్లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశాయి కోట్ల మంజునాథరెడ్డి తెలిపారు. ప్రభుత్వం రాగముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు వంకర కుంటలో ఏర్పాటుచే సిన రెవెన్యూ క్లినిక్ లో ఎమ్మెల్యేతో పాటు మాజీమంత్రి పాల్గొనడం జరుగుతుందన్నారు. 11:30 గంటలకు గోపేపల్లి లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## పదవ తరగతి ఫలితాల్లో

# 100% ఉత్తీర్ణత సాధిస్తాం

**ఎం ఈ ఓ 2 సాయి కృష్ణ**



**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలంలోని కరుట్లపల్లి ఉన్నత పాఠశాల ని మండల విద్యాధికారి సాయి కృష్ణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధిస్తామని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.10వ తరగతి విద్యార్థులకు తగు సూచనలు చేశారు. కరుట్లపల్లి హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయుల సహకారంతో వందరోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతిరోజు పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అల్పాహారం అందిస్తున్నారు. విద్యార్థులకు స్నాక్స్ వడ్డించారు అలాగే పాఠశాలలు పెంచుతున్న కిచెన్ గార్డెన్ లో పండిస్తున్న ఆకుకూరల కిచెన్ గార్డెన్ ను మండల విద్యాధికారి పరిశీలించారు కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## నేడే శ్రీ పార్వతీ పరమేశ్వరుల

# కళ్యాణ మహోత్సవ వేడుకలు

**– గురుస్వామి, ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శివాలయం వీధి వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల నాలుగవ తేదీ బుధవారం సాయంత్రం శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, గురు స్వామి బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తాదులు, పట్టణ ప్రజలు, శివ దీక్ష మాల ధారణ భక్తులు తమ సహాయ సహకారాలను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇదే రోజు సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణోత్సవం ఉభయ దాతలకు ప్రత్యేక పూజలతో పాటు ఘనంగా సత్కరణ కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. కావున పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను కలసిన గ్రూప్ I విజేత





**పుట్టపర్తి.మేజర్ న్యూస్:-** లేపాక్షి బిసి గురుకుల విద్యాలయంలో హైస్కూల్ విద్య అభ్యసించి, ఇటీవల జరిగిన గ్రూప్ –I పరీక్షలలో విజేతగా నిలచిన సురేష్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను కలిసారు. క చిత్తూరు జిల్లా పిటీఎం మండలం కొత్తపల్లె కు చెందిన వై. సురేష్ 2007 లో పదవతరగతి 570 మార్కులతో పాఠశాల టాపర్ గానూ, గ్రూప్ వన్ పరీక్షలలో జిల్లా 3వ ర్యాంకు తో రాణించారు. మంగళవారం సురేష్ జిల్లా కలెక్టర్ కలసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సురేష్ ను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సురేష్ కు విద్య నేర్పిన గురువులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రసాద్, రమణారెడ్డి, రిటైర్డ్ సూపరింటెండెంట్ టీ. వి. రమణ, లేపాక్షి పాఠశాల కమిటీ పూర్వ అధ్యక్షులు పి. రామాంజి తదితరులు పాల్గొన్నారు.

**సురేష్ ను సన్మానించిన పూర్వ ఉపాధ్యాయులు:-** ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సురేష్ ను పూర్వ ఉపాధ్యాయులు సన్మానించారు. లేపాక్షి గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థి అయిన సురేష్ ను విశ్రాంత సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రామప్ప, ప్రసాద్, రమణారెడ్డి, రమణ, రామంజి, తదితరులు సన్మానించారు. విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు కంటి ఆరోగ్యపరీక్షలు

# తరచూ నిర్వహించాలి

**– కంటి అద్దాల పంపిణీ – హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** జాతీయ అంధత్వ నివారణ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా 2025--2026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలు, కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం ధర్మవరం పట్టణంలో నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ఎంపీఎల్ బాలికల ఉన్నత పాఠశాలలో దృష్టిలోపంతో బాధపడుతున్న 27 మంది విద్యార్థినులను గుర్తించి, వారికి ఉచితంగా కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు కంటి అద్దములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ముఖ్యంగా పేద కుటుంబాల పిల్లలు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ రాంప్రసాద్, ఉపాధ్యాయ బృందం, డివై డి.ఎం.హెచ్.ఓ చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, ఉరుకుందప్ప బీజేపీ నాయకులు పోతుకుంట రాజు , తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత సఫారు లక్ష్మణరావు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నేత్రదానముతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నేత్రదాత సవారు లక్ష్మణ్ రావు అని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాండురంగస్వామి గుడి వీధి కి చెందిన అంబాభవాని దేవాలయం మాజీ అధ్యక్షులు కీ,శే సఫారు లక్ష్మణ రావు ఉదయం మరణించగా విషయం తెలుసుకున్న విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులను నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతపురం రెడ్ క్రాస్ డివై కుల్లాయప్ప, కంటి రెట్రావైల్ సెంటర్ ఆధ్వర్యంలో టెక్నీషన్ రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది అన్నారు. నేత్రదానానికి సహకరించిన దాత భార్య జయలక్ష్మి, కుమారుడు శివరాం మూర్తి, కుమార్తె భారతి, కోడలు చైతన్య, రామచంద్ర, రాచూరే సుధాకర్ రావు, నాగరాజు రావు, రిటైర్డ్ కరెంటు ఇంజనీర్ సురేష్ లకు సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల సురేష్, ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి, జూజారు రఘు, జి ధనుంజయ, వెంకటేష్, కేశవరెడ్డి, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలని లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు.పర్యటనలో భాగంగా ప్రజలను పలకరిస్తూ మంచి,చెడులను అడిగి తెలుసుకున్నారు.అలాగే వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు టాటా హాజీ, కౌన్సిలర్లు హుసేన్ బాషా, విజయ్ కుమార్, మల్లికార్జున, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ వో ను సన్మానించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** హిందూపురం గ్రూప్ దేవాలయాల ఈవో నరసింహమూర్తి ని మంగళవారం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ని సన్మానించడం జరిగింది. విధి నిర్వహణ లో అంకితభావంతో సేవలందించిన ఈ వో కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ప్రశంసించారు.ఈ విషయమై చైర్మన్ తో పాటు అర్చకులు దేవాదాయ శాఖ సిబ్బంది మల్లికార్జున ఈ వో ను సన్మానించడం జరిగింది.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు... ఎస్సై

గార్లదిన్నె మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగినా.. తాగి వాహనా లు నడిపిన కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ మద్యం హోట ల్లో అమ్మిన సేవించినా చర్యలు తప్పన్నారు. మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు రాత్రి వేళల్లో సంచరించినట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలియాలి అన్నారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తప్పక ధరించి వాహనాన్ని నడపాలన్నారు. అవి లేకుండా వాహనాన్ని నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ధర్మతేజ

బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలో ని వెస్ట్ కోడిపల్లి గొల్లలదొడ్డి గ్రామంలో ప్రతి ఏటా మాఘ మాసంలో శ్రీ కదిరి లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలను నిర్వహిస్తారు..గ్రామస్తులు ఆహ్వానం మేరకు ఉత్సవాలకు విచ్చేసిన టీడీపీ నాయకులు ధర్మతేజ కి ఘన స్వాగతం పలికారు..అనంతరం ఆలయానికి చేరుకుని స్వామి వారి దర్శనం చేసుకుని ఆశీస్సులు తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## చింత చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని విరుపాపురం గ్రామం వద్ద గల చింత చెట్టు పై నుండి పడి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం ప్యాపిలి గ్రామానికి చెందిన దొమ్మరి శ్రీనివాసులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కాశేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే చింత చెట్ల యజమాని నుండి శ్రీనివాసులు గత రెండు నెలల క్రితం చింత చెట్టును కొనుగోలు చేశాడు మంగళవారం ఉదయం పంటను కోసుకోవడానికి చెట్ల వద్దకు వచ్చిన శ్రీనివాసులు చింత చెట్టు ఎక్కి కాయలు కోయుతుండగా ఉదయం 10:30 సమయంలో ప్రమాదవశాత్తు కొమ్మ విరిగి కిందపడి తలకు బలమైన గాయం కావడంతో శ్రీనివాసు నోటి నుండి ముక్కు నుండి చెవుల నుండి రక్తం కారుతుండడం గమనించిన శ్రీనివాసులు భార్య పుష్పావతి మరియు వారి బంధువులు శ్రీనివాసులు 108 అంబులెన్స్ ద్వారా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాసులు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో శ్రీనివాసులు భార్య పుష్పావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.



## రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం మీడియా కో ఆర్డినేటర్ గా సద్దా శివ నియామకం

### ప్రకటించిన కన్వీనర్ గుత్తి త్యాగరాజు

గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం (ఏపీడీఏఎస్ఎస్) మీడియా కోఆర్డినేటర్గా గోరంట్ల కు చెందిన సద్దా శివ ను నియామిస్తూ కన్వీనర్ గుత్తి త్యాగరాజు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. దేవాంగ సమాజంలో సార్థక చర్చకు దారి తీస్తుందని, సీనియర్ జర్నలిస్ట్గా అనుభవం, బాధ్యత, విలువల పట్ల నిబద్ధత కలిగిన సద్దా శివ సేవలు దేవాంగ సమాజానికి అత్యంత అవసరమని కన్వీనర్ గుత్తి త్యాగరాజు స్పష్టం చేశారు. నేటి కాలంలో మీడియా పాత్ర కేవలం వార్తల ప్రచారం వరకే పరిమితం కాకుండా సమాజాన్ని చైతన్య పరచడం, సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, బాధ్యతాయుతమైన ఆలోచనలకు దారితీయడం వరకూ విస్తరించింది. ఈ నేపథ్యంలో విలువలతో కూడిన సమాచారాన్ని సమాజానికి చేరవేసే జర్నలిజం అవసరం మరింత పెరిగిందని అందువలన మన సంఘానికి అవసరమైన మీడియా కోఆర్డినేటర్ గా సద్దా శివ ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సద్దా శివ మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి నాకు రాష్ట్ర అభ్యుదయ దేవాంగ సేవ సంఘం మీడియా కోఆర్డినేటర్ గా నియమించిన సంఘం అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అదేవిధంగా నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని కచ్చితంగా దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.



# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- ప్రశ్నిస్తే దాడులు, ఆస్తుల ధ్వంసమా?
- కూటమి నేతలపై పోలీసులకు పిర్యాదు చేసిన వైకాపా



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నారా లోకేష్ బాబు రచించిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు, ఆస్తుల ధ్వంసానికి పూనుకుంటున్నారని, అధికారంలో ఉండి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్న కూటమి నేతలపై చర్యలు తీసుకోవాలని రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం స్థానిక అర్బన్ , రూరల్ సీఐలు జయానాయక్, వెంకటరమణలకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు, కోట్లాది మంది వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జంతువుల కొవ్వు తో తయారు చేసిన కల్తీ నెయ్యి తో తిరుపతి లడ్డులు తయారు చేశారని కూటమి నేతలు ఆరోపణలు చేశారు. హిందువుల మనోభావాలకు సంబంధించిన అంశం కావున ప్రభుత్వమే సిట్ ను రంగంలోకి దింపిందన్నారు. అయితే జంతువుల కొవ్వుతో నెయ్యిని తయారు చేయలేదని సిట్ నివేదిక ఇచ్చిందన్నారు. అయినా ప్రభుత్వానికి బుద్ధి రాలేదన్నారు. నెయ్యిలో ఫామాయిల్ కల్తీ జరిగిందంటూ మళ్లీ ఫ్లెక్సీలు వేయడం, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ ధర్మకర్తలు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలపై ఫ్లెక్సీలు వేసి, ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఫ్లెక్సీలు వేయడాన్ని ప్రశ్నించిన అంబటి రాంబాబు, జోగి రమేష్ , విడదల రజని, బ్రహ్మనాయుడులపై భౌతిక దాడులకు చేసి, ఆస్తుల ధ్వంసం చేయడం , కేసులు బనాయించి, జైల్ల కు పంపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అలజడులకు ఉసిగొల్పుతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి ,చర్యలు తీసుకుని శాంతి భద్రతల ను కాపాడాలని పోలీసులకు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి, మున్సిపల్ చేర్ పర్సన్ పోరాళు శిల్ప, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మాజీ మున్సిపల్ చేర్మెన్ గౌని ఉపేంద్ర రెడ్డి, అపారెడ్డి, రహంతుల్లా, పద్మనాభరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి, పోరాళు శివ, జడ్పీటీసీ మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్లు రామాంజినేయులు, రవీంద్రనాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అనంతపురం వన్టౌన్ పరిధిలో ఘోరం..

**15 ఏళ్ల బాలికపై మాయమాటలతో లైంగిక దాడి!"**

**గర్భవతిని చేసిన యువకుడు**

**"తీయించి వేస్తా" అంటూ నిర్లక్ష్య సమాధానం!!**

**పోక్సో కేసులో అరెస్ట్**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేవలం 15 ఏళ్ల విద్యార్థినిపై మాయమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతపురం నగరంలోని ఎస్వీ థియేటర్ సమీపంలో చిన్న గోబీ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న ఓ కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఆ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండగా, మూడవ కూతురు ప్రతిరోజూ ట్యూషన్ నిమిత్తం పాతూరులోని ఓ ప్రైవేట్ సెంటర్కు వెళ్లి వస్తూ ఉండేది. ఈ క్రమంలో ఎమ్మిగనూరుకు చెందిన మహేంద్ర (ఎంబ్రాయిడర్ వర్క్ చేస్తూ జీవనం) బాలికతో పరిచయం పెంచుకొని మాయమాటలు చెప్పి నమ్మకం పొందాడు. గత మూడు నెలలుగా ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు తన గదికి తీసుకెళ్లి లైంగికంగా వేధించినట్లు బాలిక విచారణలో వెల్లడించింది. ఈ దాడుల కారణంగా బాలిక గర్భవతి అయ్యింది.ఇటీవల బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులకు విషయం చెప్పింది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా గర్భధారణ విషయం బయటపడింది. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. బాలికను ప్రశ్నించగా కన్నీటి పర్యంతమై జరిగిన విషయాన్ని వెల్లడించింది. తల్లిదండ్రులు నిందితుడిని నిలదీయగా, "ఏదో జరిగిపోయింది... కావాలంటే గర్భం తీయించి ఇస్తా, ఖర్చులకు డబ్బులు ఇస్తా" అంటూ నిర్లక్ష్యంగా, అమానుషంగా సమాధానం చెప్పడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనతో వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు వన్టౌన్ సీఐ వెంకటేశ్వర్లు సత్వర చర్యలు తీసుకొని నిందితుడు మహేంద్రను అదుపులోకి తీసుకున్నారు. బాలికకు మరియు నిందితుడికి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం, మహేంద్రపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని కటకటాల వెనక్కి పంపినట్లు సీఐ తెలిపారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపింది. చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నేడు ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సమావేశం

గార్లదిన్నెమేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటు విషయమై ఉదయం 10 గంటలకు గార్లదిన్నె మండల కేంద్రంలోని మర్తాడు రోడ్డులో ఉన్న టీ కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ,ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు హాజరుకానున్నారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు అంశంపై చర్చించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## యువకుడి దారుణ హత్య

రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని పెద్ద కోడి పల్లి గ్రామానికి చెందిన బోయ లింగమయ్య(25) గ్రామ చివరిన దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అందరూ కలిసి

# విజయవంతం చేద్దాం

- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్

లేపాక్షి మేజర్ న్యూస్ : - మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుండి 18 వరకు జరుగనున్న సందర్భంగా ఈ కార్యక్రమం అందరం కలిసి విజయవంతం చేద్దామని చైర్మన్ రమానందన్, ఈవో నరసింహ మూర్తి పిలుపునిచ్చారు .మంగళవారం ఉదయం 11 గంటలకు లేపాక్షి ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సమావేశం నందు దేవదాయశాఖ తరపు శివరాత్రి ఉత్సవాల కోసం 8లక్షలు నగదు ఇస్తున్నారు, అదేవిధంగా అన్నదాన కమిటీ సభ్యుల తరుపున ఏ ఏ కార్యక్రమాలు చేపడుతున్నారు అని చర్చించడం జరిగింది.ఆ తర్వాత విరాళాలు కూడా సేకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ ,



టిడిపి కన్వీనర్ అభిలాష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, జనసేన కన్వీనర్ బాలాజీ , బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, నాయకులు రమేష్, శ్రీనివాసులు, మంజు, రాజు, గ్రామస్తులు సురేష్, అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోలార్ కంపెనీలో ఉద్యోగాలకు నేడు ఇంటర్వ్యూలు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** సోలార్ కంపెనీలో ఉద్యోగాల కోసం యువతీ యువకులకు నేడు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. బుధవారం హిందూపురం లోని ఎస్డిజిఎస్ కళాశాలలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. బెంగళూరులోని సోలార్ కంపెనీలో ఉద్యోగుల కోసం శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ITI , Diploma, B.tech, BSC, MSC చదువుకున్న యువతి యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దమరింత సమాచారం కోసం 9676706976 ఈ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## ముగిసిన పోస్టల్ ఆధార్ స్పెషల్ క్యాంపులు...



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరులో నిర్వహించిన పోస్టల్ ఆధార్ స్పెషల్ క్యాంపులు విజయవంతంగా ముగియడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్యాంపు ల ద్వారా ప్రజలకు అనేక ప్రయోజనాలు జరిగాయని కొత్త ఆధార్ కార్డుల నమోదు తో పాటు పాత కార్డులు తప్పులు సవరణ సులభంగా జరిగాయి అని, అలాగే చిన్న పిల్లలకు తప్పనిసరిగా చేయించాల్సిన బయోమెట్రిక్ అప్డేట్ కోసం దూరప్రాంతాలకు వెళ్లే అవసరం తప్పింది అని, వివిధ ప్రభుత్వ పథకాలకు అవసరమైన మొబైల్ నెంబర్ అనుసంధానం ప్రక్రియను ప్రజలు త్వరగా పూర్తి చేసుకోగలిగారు అని వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఊరిలోనే పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదుపాయం కల్పించడం వల్ల సమయం మరియు డబ్బు ఆదా అయ్యాయని సంతోషం వ్యక్తం చేస్తూ పోస్టల్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సబ్ పోస్ట్ మాస్టర్ మురళి, ఆపరేటర్ మనోహర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు జిల్లా అధ్యక్షుడిగా ఇటికింటి మహేష్



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణానికి చెందిన ఇటికింటి మహేష్ కాపునాడు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ కాపునాడు జాతీయ అధ్యక్షుడు గాళ్ళ సుబ్రహ్మణ్యం ,రాష్ట్ర అధ్యక్షులు ఆర్జె రామకృష్ణ సోమవారం ప్రకటించారు. ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పగించిన కాపునాడు రాష్ట్ర, జిల్లా నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయ , జయంతి, వర్ధంతి, పట్టాభిషేకం మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని, ఫిబ్రవరి 17న కృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని, ప్రభుత్వానికి కాపునాడు ఆధ్వర్యంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నట్టు తెలిపారు. బలిజ నిరుపేద విద్యార్థుల కు కాపునాడు ఆధ్వర్యంలో చేయూతనందించి, పేద విద్యార్థుల, నిరుద్యోగులకు, కాపు పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తుల ద్వారా ఆర్థిక చేయూతనందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాపునాడు ఆధ్వర్యంలో జిల్లాలోని నియోజకవర్గలలో పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని, కాపునాడు రాష్ట్ర నాయకులు అభిష్టానమేర నియోజకవర్గ ,మండలలో, కమిటీల నిర్వహణలో ఆసక్తి కలిగిన కాపు యువతకు అవకాశాలు కల్పించనునట్లుఆయన తెలిపారు. నా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష ఎంపికకు సహకరించిన కాపునాడు రాయలసీమ జోన్ అధ్యక్షులు పూల పాండు కి , కాపునాడు అనంతపురం జిల్లా అధ్యక్షులు రాపా ధనంజయకి ఉమ్మడి జిల్లాలోని కాపు కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లెప్రసీని నిర్మూలించాలి

### – డిఐఓ సురేష్ బాబు



**ఎన్.పికుంట, మేజర్ న్యూస్ :** మండలంలో లెప్రసీ వ్యాధి నిర్మూలించాలని జిల్లాటీకాల అధికారి సురేష్ బాబు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక వైద్య శాలలో వైద్య సిబ్బంది సమావేశంలో నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ నులుపురుగుల మందులు పంపిణీ చేయాలని, లెప్రసీ వ్యాధి నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామీణ ప్రాంతంలో పారిశుద్ధ్యం పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు బాలాజీ నాయక్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### బిఎన్ఆర్, సదాశివన్ కాలనీల్లో

# అధికారుల పర్యటన

### - ఇళ్ల పట్టాల మంజూరుకు అనువైన పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలోని బిఎన్ఆర్ కాలనీ, అక్కంపల్లి పంచాయతీలోని సదాశివన్ కాలనీ లో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, హౌసింగ్ పిడి శైలజ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈలు, తహసిల్దార్ మోహన్ కుమార్ తమ శాఖల అధికారులు, ఉద్యోగులతో కలసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ చుట్టుపక్కల వంకలు, చెక్ డ్యామ్ లను పరిశీలించారు. స్థానిక కాలనీ ప్రజలతో అధికారులు మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు, డ్యాంలో నీరు పూర్తిగా నిల్వ ఉన్నప్పుడు... కాలనీలలోని ఇళ్లల్లోకి నీరు వస్తాయా? ముప్పుకు గురయ్యే అవకాశం ఉందా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న.. మా కాలనీలకు.. ఎప్పుడు వర్షపు నీరు, చెక్ డ్యాం .. నిండినప్పుడు ఇళ్లల్లోకి నీరు రాలేదని అధికారులకు తెలియజేశారు. ఇళ్ల పట్టాలు లేక... ప్రభుత్వ ఇంటి నిర్మాణాలకు, కుటుంబ అవసరాలకు రుణాలు తీసుకోవడానికి.. వీలు లేక.. ప్రభుత్వ పథకాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం బిఎన్ఆర్ కాలనీ, సదా శివన్ కాలనీలు.. వంక ఫోరం భూములుగా ఉన్నాయని, ఈ భూముల్లో నివాసం ఉన్న ఇళ్లకు.. ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు అవకాశం లేదని, అయితే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. ఈ రెండు కాలనీలకు ఇళ్ల పట్టాలు మంజూరు కోసం సాధ్యసాధ్యాలను పరిశీలించాలని.. జిల్లా కలెక్టర్ కు తెలియజేశారన్నారు. అందులో భాగంగానే ఈ కాలనీలకు భవిష్యత్తులో ముప్పు గురయ్యే ప్రమాదం ఉందా... ఇళ్ల నిర్మాణాలు పరిస్థితి, వంకపురం భూమిని.. గ్రామ కంఠం భూమిగా మార్చే పరిస్థితులపై.. రెవెన్యూ, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులతో... సంయుక్తంగా.. క్షేత్రస్థాయి పరిశీలన చేసి... జిల్లా కలెక్టర్, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, హౌసింగ్ డిఇ, మైనర్ ఇరిగేషన్ జేఈ, వీఆర్వో వెంకట నరసయ్య, సర్వేయర్ ఆకాష్, బిఎన్ఆర్ , సదాశివ న్ కాలనీవాసులు పాల్గొన్నారు.

### మంచి చదువు చెప్పిస్తాం

# ప్రభుత్వ బడిలో చేర్పించండి

### – ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులను కోరిన ఉపాధ్యాయులు



**మడకశిర రూరల్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది. అందులో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల జిల్లడగుంట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం రోజు గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి మన ఊరు బడి మన అందరి బడి అని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలోని చదువుల గురించి అడ్మిషన్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగినది ఈ కార్యక్రమం మొదటగా గ్రామంలోని ఒకటి మరియు రెండు అంగన్వాడి సెంటర్ల నుండి మొదలు పెట్టడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను ఉపయోగించుకొని సర్కారు బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి సారించారని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులు కరియన్న రమేష్ అంజన మూర్తి ప్రభాకర్ అంగన్వాడి సెంటర్ల కమలమ్మ గీత స్థానిక గ్రామ ప్రజలు పాఠశాల చైర్మన్ గుండప్ప మంజునాథ్ టైలర్ హనుమంతు విశ్వనాథ్ నాగరాజ్ కానిస్టేబుల్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపురం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన

### సందర్శించిన మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం ఎస్ రాయపురం పంచాయతీ లో దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్య అతిథిగా మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ రాయపురం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈరన్న ను ఆలయ కమిటీ సభ్యులు సాగరంగా ఆహ్వానించి ఆయనకు ఎస్ రాయపురం ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆలయ కమిటీ సభ్యులకు ఎస్ రాయపురం పెద్దలకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బడ్జెట్లో అంగన్వాడీలకు నిధులు కేటాయించాలి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ కు సరిపడా బడ్జెట్ కేటాయించాలని మంగళవారం జిల్లా వ్యాప్తంగా 12 ప్రాజెక్టుల వద్ద, అలాగే మండల కేంద్రాలలో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల లోపు నిరసన కార్యక్రమం చేపట్టాలని అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బడ్జెట్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఫిబ్రవరి 12 సమ్మె సందర్భంగా జరిగే ర్యాలీలలో వర్కర్లు, ఆయాలు అందరూ ఖచ్చితంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, టైలర్ ముస్తఫా, అంగన్వాడీ నాయకురాలు రజియా, శ్రీదేవి, సరస్వతి, పక్కిరప్ప, నాషాద్,అల్లాబకాష్ తదితరులు అంగన్వాడీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## శింగనమలలో సి.యం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** పేద, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.యం.ఆర్.ఎఫ్.) కింద రూ.13,02,341 విలువైన చెక్కులను అందజేశారు. వివిధ అనారోగ్యాలు, ప్రమాదాలు, ఆపద పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఎవరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరం కావాల్సిన పరిస్థితి రాకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మర్తాడు మాజీ ఉప సర్పంచ్ చల్ల నాగరాజ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కదిరి పట్టణానికి నీటి సరఫరా నిలిపివేత

**కదిరి, మేజర్ న్యూస్:** పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ నుండి కదిరి పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీరు ఈనెల 4,5,6 తేదీలలో నీటి సరఫరాల నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తుమ్మల రోడ్డు ఈ ఎల్ ఎస్ ఆర్, వీవర్స్ కాలనీ ఈ ఎల్ ఎస్ ఆర్, మున్సిపల్ ఆఫీస్ నందు గల ఈ ఎల్ ఎస్ ఆర్ లకు సరఫరా చేయు మెయిన్ పంపింగ్ లైన్ శివాలయం వీధిలో పగిలిపోయినట్లు తెలిపారు. దీనితో ఈ ఎల్ ఎస్ ఆర్ ద్వారా సరఫరాగు ప్రాంతాలకు పంపింగ్ లైన్ మరమ్మతులు పూర్తిచేసి నీటి పర చేస్తామని, ఎందుకు గాను మూడు రోజులు సమయం పడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# ఉద్యోగి పాలిట శాపం..




**ప్రభుత్వం మెడికల్ కళాశాల ఉన్నతాధికారిని పంతం..**
**ఉద్యోగులంటే బలి పశువులేనా...**
**ఎలాంటి అక్రమాలు చేయని వారిపై చర్యల...**
**అక్రమాలకు పాల్పడిన వారి నుంచి భారీ మామూలు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, ఫిబ్రవరి 03

**ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రశాంత్ అనే ఫిజియాలజీలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న ఉద్యోగి పాలిట మెడికల్ కళాశాలకు చెందిన ఉన్నతాధికారి వ్యవహారం శాపంగా మారింది. ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న కొందరు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు భారీ వసూళ్లకు పాల్పడిన ఘటనలో ఇతని ప్రమేయం లేకపోయినా కేవలం తన పంతంతో ఉద్యోగికి శాపంగా మారింది. ఈ అంశానికి సంబంధించి ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజా ప్రతినిధులు సైతం ఈ విషయానికి ఆమెపై సీరియస్ గా ఉన్నట్లుగా విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం...**



## పంతంతో తీవ్ర యిక్కట్లు..

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన కొంతమంది ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర టెక్నీషియన్ల మాయమాటలతో ఏకంగా కోటి రూపాయల వరకు భారీగా వసూళ్లకు పాల్పడ్డారు. వారు గత కొన్ని ఏళ్ల నుంచి మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లుగా ఇతర టెక్నీషియన్లుగా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించేందుకు భారీ మొత్తంలో ముడుపులు అందించాల్సి ఉంటుందని నమ్మబలికి కోటి రూపాయల వరకు వసూళ్లు చేశారు. దీనిపై ఏకంగా రాష్ట్ర అధికార యంత్రాంగం సీరియస్గా వ్యవహరించింది. ఇందులో అన్ని విధాలుగా పాలుపంచుకున్న వారిని వారి పేర్లతో సహా పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సర్వసాధారణంగా ఎవరైతే అవినీతి అక్రమాలు డొంక తిరుగుడు వ్యవహారాలు చేశారో వారిపై చర్యలు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. రాణి ఇక్కడి ఉన్నతాధికారిని తన స్వార్థపంతంతో ప్రశాంత్ అనే ఉద్యోగి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ అతనికి ఈ వ్యవహారంలో ఎలాంటి సంబంధం లేకపోయినా అన్యాయంగా అతనిపై బదిలీ వేటు వేశారు. దీనికి సంబంధించి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## అతనిపై ఎలాంటి ఆరోపణలు లేకపోయినా...తీవ్ర ఇక్కట్లు




ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి అవినీతి అక్రమాలకు అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా ప్రశాంత్ అనే సదరు ఉద్యోగిపై కేవలం తన స్వార్థంతో చర్యలకు ఉపక్రమించారు. ఈ అంశానికి సంబంధించి ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారి నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవాలి. కానీ ఇక్కడ భిన్నంగా అతనికి మద్దతు తెలుపుతూ సంబంధిత శాఖకు సంబంధించిన ఉన్నతాధికారినితో పాటుగా ఇతర ఉన్నతాధికారులు అతనికి అనుకూలంగా అతనినే తమ శాఖలో కొనసాగించాలని కోరుతూ నివేదికలను కూడా సమర్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం తన స్వార్థంత ఇలా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా అవినీతికి పాల్పడిన వారు ఆమెకు భారీ మొత్తంలో మామూళ్లను అందించారని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మరోసారి ఈ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీసింది. ఇప్పటికైనా ఈ వ్యవహారంలో నిజానిజాలు గుర్తించి సంబంధిత వారిపై ఆ శాఖలోనే కొనసాగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

### నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్

## ఆవిష్కరించిన షర్మిల రెడ్డి



శెట్టూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఐదుకల్లు గ్రామంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, బిజెపి ప్రభుత్వంలో నిర్వీరియోగం అవుతున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటించి గతంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం దాని విధానాలు ప్రస్తుతం దాని విధి విధానాల గురించి కూలీలకు తెలియజేశారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, పాటిల్ ప్రతాప్ రెడ్డి రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# శభాష్.. సతీష్




- నీట్ లో సత్తా చాటిన పల్లెటూరబ్బాయి
- ఆల్ ఇండియా 14వ ర్యాంకు సాధించిన వెల్దుర్తి అబ్బాయి
- సత్య సాయి జిల్లాకే గర్వకారణం
- తల్లిదండ్రుల ప్రోత్సాహం మిత్రుడు రఘు సహకారంతోనే ఈ ఘనత
- సతీష్ సక్సెస్ స్టోరీ

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్

అనుకున్నది సాధించాలనే పట్టుదల ఆరాటం,తపన ఏకాగ్రత ఉండాలేగానీ ఎంతటి కష్టసాధ్యమైన పనిని కూడా సుసాధ్యం చేయవచ్చునని సాధించి చూపెట్టాడు ఓ పల్లెటూరబ్బాయి. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 14 వ ర్యాంక్ సాధించాడు. ఈ పల్లెట్మూరబ్బాయి ఎవరో కాదు సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజక వర్గం సీకే పల్లి మండలం వెల్దుర్తి కి చెందిన సల్లప్ప,శివమ్మ దంపతుల రెండవ కుమారుడు ఇ.సతీష్.

## చిన్నప్పటినుంచి చదువులో రాణింపు..



సల్లప్ప శివమ్మ దంపతుల రెండవ కుమారుడైన సతీష్ చిన్నప్పటి నుంచి చదువులో తెలివితేటలు ప్రదర్శిస్తూ తరగతిలో మొదటి స్థానంలో నిలిచేవారు. తండ్రి సల్లప్ప రైల్వే కానిస్టేబుల్ ఉద్యోగం రావడం, తల్లి శివమ్మ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుండడం తో వెల్దుర్తి నుండి హిందూపురం వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ సాధారణ ప్రైవేట్ పాఠశాల ఐన చిన్మయ స్కూల్ నందు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. 10వ తరగతిలో 9.8 శాతం మార్కులు సాధించి పాఠశాల ప్రథముడుగా నిలిచారు. ఇంటర్మీడియట్ విజయవాడలోని చైతన్య కాలేజీ లో చదివి అక్కడకూడా ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తాను చాటారు. కర్నూలు మెడికల్ కాలేజీలో గవర్నమెంట్ సీట్ సాధించి ఎంబీబీఎస్ పూర్తి చేసి అనంతరం పేజీ కూడా అక్కడే పూర్తి చేశారు. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ కింద హార్ట్ స్పెషలిస్ట్ కోసం నీట్ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో రెండవ ప్రయత్నంలో ఏకంగా 14 వ ర్యాంక్ సాధించి సత్యసాయి జిల్లా కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశారు. మొదటి ప్రయత్నంలో 1300 ర్యాంక్ సాధించగా ఆది సంతృప్తి చెందని సతీష్ ఎక్కడా ఏకాగ్రతను కోల్పోకుండా మరింత పట్టుదలతో చదివి ఈ ఘనతను అందుకున్నారు.

## కుటుంబ నేపధ్యం..

సత్యసాయిజిల్లా చెన్నేకొత్తపల్లి మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన సల్లప్ప, శివమ్మ దంపతులు. పేదరికానికి చెందిన సల్లప్ప కు అనుకోనివిధంగా రైల్వే కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. శివమ్మ ను వివాహం చేసుకున్న తర్వాత డీ ఎడ్ పూర్తిచేయడంతో ఆమెకు ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం వచ్చింది. దీంతో వీరి కుటుంబం వెల్దుర్తి నుంచి తాత్కాలికంగా హిందూపురం ఉండవలసి వచ్చింది. వీరికి ఇద్దరు కుమారులు కాగా మొదటి కుమారుడు ఎంబి బీఎస్, పీజీ పూర్తి చేసి డాక్టరుగా స్థిరపడ్డారు. రెండవ కుమారుడు సతీష్ సోదరుని దారిలో పయనిస్తూ ఎంబీబీఎస్, పీజీ పూర్తి చేయడమే కాకుండా అత్యంత ప్రతిష్టాత్మకమైన సూపర్ స్పెషాలిటీ విభాగంలో హార్ట్ స్పెషలిస్ట్ గా చేయాలన్న అకుంఠిత దీక్షతో చదివి రెండో ప్రయత్నంలో ఆల్ ఇండియా 14 రాంక్ సాధించి తన సత్తా ఏమిటో నిరూపించి పలువురిచే శభాష్ అనిపించుకున్నారు.

## తల్లిదండ్రులు మిత్రుని ప్రోత్సాహం ఎప్పటికీ మరువను..



ఎంబీబీఎస్,పీజీ కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్తి చేసిన తర్వాత సూపర్ స్పెషలిటీలో స్పెషాలిటీ కోసం హార్ట్ స్పెషలిస్ట్ బోధన తీసుకోవడంలో బాగంగా నీట్ పరీక్ష రాయగా మొదటి ప్రయత్నంలో 1300 ర్యాంక్ పొందడం వల్ల సంతృప్తి కలగలేదన్నారు.
తల్లితండ్రులు, మిత్రుడు రఘు ఇచ్చిన ప్రోత్సాహం తో ఎక్కడ కలత చెందకుండా మరింత పట్టుదలతో రోజుకు 18 గంటలు చదివి ఈ ఘనతను సాధించానని సతీష్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో 14 వ ర్యాంక్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# క్యాన్సర్ మరణశాసనం కాదు

- అవగాహనతో అడ్డుకుందాం
- అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం

**అనంతపురం, మేజర్ న్యూస్:** క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఆరోగ్య సవాలుగా నిలుస్తున్నప్పటికీ, అనేక రకాల క్యాన్సర్లను ముందే నివారించటం, ప్రారంభ దశలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయటం సాధ్యమేనని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం మనకు గుర్తు చేస్తోంది. భారత్‌లో క్యాన్సర్ల వల్ల కలిగే అనారోగ్యం, మరణాల్లో పలు రకాల క్యాన్సర్ల వాటా గణనీయంగా ఉంది. అవగాహన పెరగడం, సమయానికివైద్య సేవలు పొందడం వల్ల ఫలితాలు గణనీయంగా మారుతాయి. జీర్ణాశయ క్యాన్సర్లలో ఆహారనాళం, కడుపు, కాలేయం, పాంక్రియాసిస్, పిత్తాశయం, చిన్న పేగు, పెద్ద పేగు (కోలన్) క్యాన్సర్లు ఉన్నాయి. దురదృష్టవశాత్తూచాలా మంది రోగులు వ్యాధి ముదిరిన దశలోనే ఆసుపత్రికి చేరుతున్నారు. అవగాహన లోపం, భయం, ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేయడమే దీనికి ప్రధాన కారణాలు. పొగాకు వినియోగం, అధిక మద్యం సేవనం, స్థూలకాయం, శారీరకచురుకుదనం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, దీర్ఘకాలిక ఆమ్లత్వం, కాలేయ వ్యాధులు, హెపటైటిస్ బి, సి వైరస్ సంక్రమణలు, కుటుంబ చరిత్ర వంటి అంశాలు జీర్ణాశయ క్యాన్సర్ల ప్రమాదాన్నిపెంచుతాయి. మారుతున్న జీవనశైలితో ఇవి యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. జీర్ణాశయ క్యాన్సర్ల ప్రారంభ లక్షణాలు చాలా సున్నితంగా ఉండి సాధారణ జీర్ణసమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. కడుపునొప్పి కొనసాగడం, కారణం లేకుండా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మింగడంలో ఇబ్బంది, మలంలో రక్తం కనిపించడం, దీర్ఘకాలిక అజీర్తి, కళ్లకు లేదా చర్మానికి పసుపు రంగు రావడం వంటి లక్షణాలనునిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని వారాలకుపైగా లక్షణాలు కొనసాగితే తప్పనిసరిగావైద్యులను సంప్రదించాలి. క్యాన్సర్‌పై పోరాటంలో ముందస్తు గుర్తింపే అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. ఎండోస్కోపీ, కాలనోస్కోపీ, అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్‌లు, రక్త పరీక్షలు వంటి స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌నుప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ముఖ్యంగా కోలన్ క్యాన్సర్‌ను తొందరగా గుర్తిస్తే 90 శాతం కంటే ఎక్కువగా పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. అందుకేఅధిక ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా అవసరం. చాలా జీర్ణాశయ క్యాన్సర్లకు శస్త్రచికిత్సే ప్రధాన చికిత్స. ల్యాపరోస్కోపిక్, మినిమల్లి ఇన్వేసివ్ వంటి ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులు క్యాన్సర్ చికిత్సను మరింత సురక్షితంగా, సులభంగా మార్చాయి. చిన్న గాయాలు, తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, మెరుగైన జీవన నాణ్యత ఇవి అందించే ప్రధాన ప్రయోజనాలు. కీమోథెరపీ, రేడియోథెరపీ, టార్గెటెడ్ థెరపీలతో కలిపి చేయడం వల్ల అనేక మందికి దీర్ఘకాలిక జీవితం, పూర్తిస్థాయి నయం సాధ్యమవుతోంది. క్యాన్సర్ భారాన్ని తగ్గించడంలో నివారణ కీలక పాత్ర పోషిస్తుంది. పొగాకు మానడం, మద్యం పరిమితంగా వినియోగించడం, ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవడం, పండ్లు--కూరగాయలు--ఫైబర్ అధికంగా ఉన్న సమతుల ఆహారం తీసుకోవడం,శారీరకంగా చురుకుగా ఉండడం, హెపటైటిస్ బి టీకా వేయించుకోవడం ద్వారా జీర్ణాశయ క్యాన్సర్లప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ప్రమాదకారక అంశాలు ఉన్నవారు క్రమం తప్పకుండాఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజున క్యాన్సర్‌పై ఉన్న భయం,అపోహలను దాటివెళ్లాలి. క్యాన్సర్ అనేది ఎప్పుడూ మరణశాసనంకాదు. అవగాహన, ముందస్తునిర్ధారణ,సమయానికి చికిత్స ప్రాణాలను కాపాడతాయి. శరీరం ఇచ్చేసంకేతాలను గమనించి వెంటనే వైద్య సలహా తీసుకోవడం నయం మరియు వ్యాధి ముదిరే దశ మధ్యతేడాను నిర్ణయిస్తుంది. అవగాహన, నివారణ, సమయోచిత వైద్యంతో కలిసి పనిచేస్తే జీర్ణాశయక్యాన్సర్ల ప్రభావాన్ని తగ్గించి అనేక కుటుంబాలకు ఆశను అందించగలము.



**డా. విష్ణు ప్రియాంకలి**
**కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్**
**కిమ్స్ సవీర, అనంతపురం.**

## చలో పోతిరెడ్డిపాడు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు

### ఆంధ్ర,తెలంగాణ సీఎంల చీకటి ఒప్పందాలను అడ్డుకుందాం..
### రాయలసీమ ద్రోహి చంద్రబాబు... వైసిపి నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** చలో పోతిరెడ్డిపాడు పోస్టర్లను పోస్టర్లను పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నాయకులు దొడగట్ట నారాయణ, తిరుమల వెంకటేశులు, గొల్ల సూరి, సుధీర్, గోపారం శ్రీనివాసులు, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, బోరంపల్లి రామిరెడ్డి, టైలర్ శీను, గూబనపల్లి నాగరాజు, దొడగట్ట మురళి, బసవరాజు, వేణు, ఆనంద్, గాజుల అంజి, తలారి నరేష్ మాట్లాడుతూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని పోతిరెడ్డిపాడు పోస్టర్లను ఆవిష్కరించామన్నారు. ఆంధ్ర తెలంగాణ సీఎంలు చీకటి ఒప్పందాలతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రైతులకు అన్యాయం జరుగుతుందని ఈ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమ రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందక అన్యాయం జరుగుతుందని వారు మండిపడ్డారు. రాయలసీమ హక్కుల సాధన కోసం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని డిమాండ్తో భారీ బహిరంగ సభకు తరలివెళ్లి రైతులకు సంఘీభావం తెలుపడానికి బహిరంగ సభకు వెళుతున్నట్లు వైసిపి నాయకులు పేర్కొన్నారు. రాయలసీమ రైతుల ద్రోహి చంద్రబాబు నాయుడు అని ఇలాంటి చీకటి ఒప్పందాలతో ఎంతోమంది రైతు కుటుంబాలకు అన్యాయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని వారు మండిపడ్డారు.




# ‘ఛలో పోతిరెడ్డిపాడు’ కు తరలిరండి

## అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 5న నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని పోతిరెడ్డిపాడు గ్రామం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ‘ఛలో పోతిరెడ్డిపాడు’ పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.. ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను పరిరక్షిస్తూ 9.6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ‘రాయలసీమ ఎత్తిపోతల పథకంప్రారంభించారన్నారు.తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నీటి మట్టం నుంచి రోజుకు 3 టీఎంసీలు చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి నీటిని ఎత్తిపోసేలా దాదాపు రూ.3700 కోట్లతో వైసీపీ పాలనలోనే పనులు ప్రారంభం అయ్యాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకు చంద్రబాబు సమాధి కట్టారనీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన రహస్య ఒప్పందంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చంద్రబాబు ఆపేశారు. ఈ విషయాన్ని స్వయంగా రేవంత్‌రెడ్డే చెప్పారనీ గుర్తు చేశారు. వైఎస్ జగన్ రాయలసీమకు నీటిని అందించాలన్న సంకల్పంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపడితే.. చంద్రబాబు మాత్రం పనులు ఆపేసి రాయలసీమకు ద్రోహం చేస్తున్నారనీ విమర్శించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శిలు రమేష్ గౌడ్, మహాలక్ష్మి శ్రీనివాస తో పాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకనే కొనసాగించాలి

9న ఏపీఓ ఆఫీస్ ల ముందు ధర్నాను జయప్రదం చేయండి రాయదుర్గం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** ఉపాధి కూలీలకు నష్టం చేసే విబిజీ -రామ్-జీ -చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేస్తు కొత్త చట్టాన్ని విబిజి రాంజీ - చట్టాన్ని తీసుకొచ్చింది దీన్ని వ్యవసాయ కార్మిక సంఘం. అధికారంలోకి వచ్చిన గ్రామాల్లోనే ప అప్పటికి బిజెపి పార్లమెంటులో తీవ్రంగా వ్యతిరేకించింది అప్పటి నుండే ఉగాది హామీ పథకం పై బిజెపి నీరు కార్చే విధంగా వ్యవహరిస్తుంది. అనంతపురం జిల్లాలో 2006 అక్టోబర్ 2 తేదీన నార్పల మండలం బండ్లపల్లి లో అప్పటి ప్రధాని సోనియా గాంధీ గారు ప్రారంభించడం జరిగింది . అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ఉపాధి హామీ పనులు జరుగుతూనే ఉన్నాయి కేంద్ర ప్రభుత్వం 9% నిధులు రాష్ట్ర ప్రభుత్వం పై 10%శాతం నిధుల తో ఉపాధి హామీ పథకం నడుస్తుంది. మరి కేంద్ర ప్రభుత్వం విబి-జి-రామ్ జీ పేరుతో కొత్త చట్టం తెచ్చారు జాతిపిత మహాత్మా గాంధీని అగౌరపరిచారు. ఇది బిజెపి నిజ స్వరూపం రాష్ట్రాలపై భారం పెంచేలా తమ వాటా 90 నుండి 10 నుండి 60 40 కి మార్చడం లాంటి చర్యలకు ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారు దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలి. కుటుంబ జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి. 200 రోజులు పని దినాలు కల్పించాలి ఉపాధి హామీలు యంత్రాలను కాంట్రాక్టను నిషేధించాలి నూరు రోజులు పని పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధి కూలీకి పథకంలో చూపెట్టిన విధంగా పనిముట్లు ఇవ్వాలి పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి . ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి . మేట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు ఐదు రూపాయలు వారితో శిఖం ఇవ్వాలి పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాన్ ఇవ్వాలి వెంటనే పాత చట్టాన్ని అమలు చేసి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలి ఈ కార్యక్రమంలో ఎం నాగార్జున సిపిఐ తాలూకా కార్యదర్శి. రైతు సంఘం తాలుక కార్యదర్శి తిప్పేస్వామి రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి హనుమంతు పాల్గొన్నారు..



# పేద ప్రజల జీవితాలతో ఆడుకోకండి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల జీవితాలతో ఆడుకోకండి అని సిపిఐ నాయకులు కోరారు. ధోనీ ముక్కల్ రోడ్డులోని పేద ప్రజల నివాసం కొరకు రెవెన్యూ వారు 12 లేఅవుట్లు వేసి ఇళ్ల స్థలాల ఇచ్చారు. వాటిని గుంతకల్ సిపిఐ పట్టణ పార్టీ బృందం మంగళవారం పరిశీలనకు వెళ్లారు. ఈ కార్యక్రమనికి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, జిల్లా హమలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో ఎక్కడలేని విధంగా గుంటకల్ పట్టణంలో పేద ప్రజలతో చెలగాటం ఆడుతున్న ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు అని మండిపడ్డారు. గుంతకల్ పట్టణంలో 50 సంవత్సరాల క్రితం కథలగిరి ప్రాంతంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందినీ, నేటికి అక్కడక్కడ ఖాళీ స్థలాలు ఉన్న వాటి విషయాలపై ఏ వీ=ా కూడా ముట్టుకోలేదనీ తెలిపారు. కానీ డోన్ ముక్కల రోడ్లో లేవుట్లు 12 ఉన్నవనీ, ఎమ్మెల్యేలు మారే కొద్దీ ఆ ఇంటి స్థలాల యజమానులు మారుతూ వస్తున్నట్లు పేర్కొన్నారు. అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోతున్న పేద ప్రజలతో చెలగాటమాడుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈరోజు దోనుముక్కల ఇళ్ల స్థలాల్లో ఒక్కొక్క ప్లాట్కు నలుగురు, ఐదు మంది యజమానుల ఇంటి పట్టాలు ఉన్నాయి. వారు ఎవరు నిజమైన వారు నిర్ధారణ చేయడంలో పూర్తిగా రెవెన్యూ అధికారులు విఫలమైనట్లు మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఉమర్ భాష , మధు, ఎఐటియుసి నాయకులు ఆటో అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే అద్భుత బడ్జెట్

## బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాలరావు

**పరిగి మేజర్ న్యూస్ ;** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ దేశానికి సుస్థిరమైన, వేగవంతమైన వృద్ధిని అందించడమే కాకుండా, రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ తొలి స్థానంలో నిలిచేలా పునాది వేసే అద్భుత బడ్జెట్ అని బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాలరావు అభివర్ణించారు. మంగళవారం పరిగి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైల్వేలు, రహదారులు, ఆహార భద్రత, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటీ రంగం వంటి కీలక రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో సముచిత ప్రాధాన్యత లభించిందన్నారు. ముఖ్యంగా అభివృద్ధిని గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమతుల్యంగా తీసుకెళ్లే దిశగా బడ్జెట్ రూపుదిద్దుకుందన్నారు. పట్టణాభివృద్ధికి రూ.432 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.500 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.150 కోట్లు కేటాయించడం ద్వారా రైతులు, గ్రామీణ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చే అవకాశముందని తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల కేటాయింపు రాష్ట్రాభివృద్ధికి మేలు చేస్తుందన్నారు. బడ్జెట్‌లో 17 రకాల ఔషధాలపై పన్ను మినహాయింపు కల్పించడం వల్ల సామాన్య ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కొత్తగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు, బయో ఫార్మా, సెమీ కండక్టర్ మిషన్, టెక్స్టైల్ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 11 సార్లు కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థిక మంత్రిగా నిలిచిన నిర్మల సీతారామన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ ఎన్.ఎల్. మూర్తితో పాటు ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసిపికి లేదు..

## వైసిపి హయాంలో దేవాలయాలపై జరిగిన దాడిని ఎవరు మరువలేదు.. జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** హిందుత్వం గురించి మాట్లాడే నైతికత వైసీపీకి లేదని, వైసిపి ప్రభుత్వంలో దేవాలయాలపై జరిగిన దాడిని ఇంకా రాష్ట్ర ప్రజలు ఎవరు మరిచిపోలేదని జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డు కల్తీ జరగలేదని వైసిపి బుకాయిస్తున్నా.. ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై దుమ్మెత్తి పోయాలని వైసీపీ నాయకులు ఎన్ని పాట్లు పడినా.. ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తిరుమల లడ్డు కల్తీ చేసి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసిపికి పుట్టగతులు లేకుండా పోతాయని విశ్వనాథ్ స్వామి అన్నారు.



# జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురము జిల్లా అధ్యక్షులుగా రామప్ప నాయక్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా రామప్ప నాయక్ ను మరో మారు నియమిస్తూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు సీనియర్ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ మంగళవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో దళితులు, ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించి.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రామప్ప నాయక్ కు సూచించారు. పార్టీ కోసం నేను చేసిన పోరాటాలను గుర్తించి.... రెండవసారి జిల్లా అధ్యక్షులు అవకాశం కల్పించిన జడ శ్రావణ్ కుమార్ కు రామప్ప నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.



# కొత్తూరు పాఠశాలకు దాతృత్వం..

## ఔదార్యం చాటుకున్న మోరేపల్లి మల్లికార్జునప్ప తనయుడు చౌలం రామకృష్ణ చౌదరి

**అనంతపురం మేజర్ న్యూస్:** కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం అంతా ఎగుడు దిగుడులతో ఉండడం వలన వర్షాకాలంలో వర్షపు నీరు నిలబడి విద్యార్థులు పాఠశాలకు రావడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ అసౌకర్యాన్ని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులందరు మోరేపల్లి మల్లికార్జున తనయుడు రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి దాదాపుగా లక్ష రూపాయలు పైబడి ఖర్చుతో పాఠశాల ప్రాంగణం అంతా సిమెంట్ రోడ్డు వేశారు. విద్యార్థులకు సౌకర్యాన్ని కల్పించారు. మోరేపల్లి చలం రామకృష్ణ చౌదరి చేసిన సేవను అభినందిస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పిఎస్ హెచ్ఎం డెగావత్ రవీంద్రనాథ్ , ఉపాధ్యాయులు ఆదినారాయణ,బాలరాజు, గణేష్, ఆఅలివేలమ్మ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, శివాసిని భాయ్ విద్యార్థుల తల్లిదండ్రులు,ఎస్ఎంసి చైర్మన్ గోవిందప్ప, గ్రామ పెద్దలు నాగప్ప,క్రిష్టప్ప, ఊరు బావి గోవిందప్ప, బొమ్మలింగప్ప,నరసింహప్ప, వన్నూరు స్వామి,మంజునాథ్ లు మోరేపల్లి చౌలం రామకృష్ణ చౌదరి కి కృతజ్ఞతలు తెలిపారు.



# వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం

**నార్పల మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి సూచనలు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ ఆధ్వర్యంలో నార్పల మండలం సిద్ధిరాచర్ల గ్రామమునందు అడ్వైజర్ నడిమి దొడ్డి లక్ష్మి రెడ్డి అధ్యక్షతన. మంగళవారం గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాములు రాజగోపాల్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు బాగా చురుగ్గా పనిచేయాలని అన్నారు అదేవిధంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలుపనులను ప్రజలకు తెలియజేసి 2029 ఎన్నికల్లో తిరిగి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అఖండ మెజార్టీతోగెలిపించే విధంగా పనిచేయాలన్నారు అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పరిపాలన జరుగుతుందన్నారు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుజిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ సిద్దిరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి శంకర్ యాదవ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ పల్లె రవీంద్రారెడ్డి గొల్లపల్లి సూరప్ప శాంతానంద రెడ్డి కోడి మూర్తి నారాయణస్వామి సిద్రాచార్ల (కొట్టాల) దాసయ్య నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు వేతన పెంపు లేకుండా బడ్జెట్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్‌లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు వేతన పెంపు లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని సిఐటియు జెండాకట్ట వద్ద అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర బడ్జెట్ కాపీలను తగలబెట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సుమారు 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఉండగా, ఇతర స్కీం వర్కర్లను కలుపుకుంటే దాదాపు ఒక కోటి మంది ఈ సంక్షేమ పథకాలపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అలాంటి వారి దయనీయ పరిస్థితి, హక్కులు, వేతనాలు, పని భద్రతపై కేంద్ర బడ్జెట్‌లో ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఐసిడిఎస్ సహా ఇతర ప్రాథమిక సేవల పథకాలకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం వల్ల మౌలిక సదుపాయాలు, సేవల నాణ్యత పూర్తిగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మౌలిక వసతులు, భవనాలు, పౌష్టికాహారం, పని పరికరాలపై కూడా బడ్జెట్ మౌనంగా ఉండడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు తక్షణమే వేతనాలు పెంచాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పించాలని, సామాజిక భద్రత చర్యలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సిఐటియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా తమ నిరసనను కొనసాగించారు.



# ఎమ్మార్పీఎస్ఎస్ నేత రమేష్ హత్య నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

## - అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దళితుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న కర్నూలు జిల్లాకు చెందిన ఎంఆర్పిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు బొందిమడుగుల రమేష్ మాదిగను.. దారుణంగా హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి... నాన్ల బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. రమేష్ మాదిగ హత్యను నిరసిస్తూ మంగళవారం నగరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితుల హక్కులు, కుల వివక్షకు వ్యతిరేకంగా, రాజకీయ న్యాయం కోసం పోరాడుతున్న కర్నూలు జిల్లాలోని బొందిమడుగుల గ్రామానికి చెందిన టీఎం రమేష్ ను అదే గ్రామానికి చెందిన కొందరు.. ట్రాక్టర్ తో ఢీ కొట్టి.. రాడ్లతో దాడి చేసి దారుణంగా హత్య చేయడం.. దుర్మార్గమన్నారు. హత్య నిందితులను వెంటనే గుర్తించి నాన్ బెల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులపై హోం మంత్రి, దళిత ఎమ్మెల్యేలు స్పందించి... తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దళితులు పట్ల చిత్తశుద్ధి ఉంటే రమేష్ కుటుంబానికి ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ప్రభుత్వ ఉద్యోగం, రూ.10. లక్షల ఆర్థిక సాయం అందించి రమేష్ కుటుంబం ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.యు. చిన్న పెద్దన్న, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు. రమణ, జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పకీరప్ప,కుల్లాయప్ప రాజు, సత్యమయ్య, సంజీవులు ,రామకృష్ణ, మురళి, రామాంజనేయులు, ఓబులేసు, అనిల్, ముత్యాలు,మహిళనాయకురాలు కుల్లయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ నేతలకు రక్షణ కల్పించండి

టైగర్ వన్నూరుస్వామి మాదిగ.

వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ.



**శెట్టూరు మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ అధికారంలోకి ఇచ్చినటువంటి నుండి రాష్ట్రంలో దళితులకు ఎమ్మార్పీఎస్ నేతలకు, రక్షణ లేకుండా పోతుంది, రాష్ట్రంలోఎక్కడ చూసినా మాదిగలనే టార్గెట్ చేస్తూ, పార్టీల పేరుతో అతి కిరాతకంగా చంపుతున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను పెద్ద మాదిగ, మాదిగల పెద్దకొడుకును అని చెప్పుకొని, మాదిగల డప్పు కొట్టి, మాదిగల ఓట్లతో గద్దెనెక్కి, మాదిగలను అతి కిరాతకంగా చంపుతున్నారు. గుండమ్మ అనే మాదిగ మహిళపై పొలంలోనేటాక్టర్ ఎక్కించి చంపడం జరిగింది, మరల ఎమ్మార్పీఎస్ నేత, అనంతపురం రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ ని జెసిబి ట్రిపర్తో గుద్ధి, కత్తులతో అతికిరాతకంగా నరికి హత్య చేయడం జరిగింది. మరల మంద సల్మాన్ మాదిగ ని అతి కిరాతకంగ హత్య చేయడం జరిగింది, కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నేత టిఎం రమేష్ మాదిగ ని అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది, రాష్ట్రంలో దళితులను అడుగడుగునా అస్పృశ్యత, అంటరానితనం దాడులు దౌర్జన్యాలు గ్రామ బహిష్కరణలు చేస్తూనే ఉన్నారు, రాష్ట్రంలో 29 మంది దళిత ఎమ్మెల్యేలు, 4 దళితఎంపీలు, మాదిగహోంమంత్రివర్యులుఉండి, ఒక్కరు కూడా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై జరుగుతున్న హత్యలు, దాడులు దౌర్జన్యాలు అరికట్టడంలో ఒక్కమాట కూడా మాట్లాడలేదు. చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతుమాటలు మాట్లాడి అగౌరపరిచినారని, దళిత ఎమ్మెల్యేలు మంత్రులు తమ స్వార్థ రాజకీయలబ్ది కోసమే చెప్పులు చూపిస్తూ, రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొంది, ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా పదవులుఅనుభవిస్తూ,తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం, సామాజిక న్యాయం కోసం, విశేష కృషి చేసిన ఎమ్మార్పీఎస్ నేతలపై జరుగుతున్న దౌర్జన్యాలు దాడులు హత్యలు, అస్పృశ్యత,అంటరానితనం కులవివక్షత, గ్రామ బహిష్కరణల గురించిమాట్లాడడంగాని, ఖండించడంగాని జరగడంలేదు. ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, మాదిగలపై దౌర్జన్యాలు, హత్యలు, ఉంటాననితనం, కుల వివక్షత, గ్రామ బహిష్కరణల నుండి కాపాడి, రక్షణ కల్పించి, అరికట్టాలని ఎమ్మార్పీఎస్ నేత టీఎం రమేష్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి, వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయ కార్యదర్శి టైగర్ వన్నూరుస్వామి మాదిగ డిమాండ్ చేయడమైనది.

## ఆర్టిఐ కమిషనర్ చక్రవర్తి.. డైరెక్టర్ గాజుల ఆదెన్నను...

ఘనంగా సన్మానించిన ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..



**అనంతపురం, న్యూస్:** ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన జనసేన సీనియర్ నాయకులు చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్టిఐ కమిషనర్ గాజుల ఆదెన్నను ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి, ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వ స్థాపన కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో సముచిత అవకాశాలు లభిస్తున్నందుకు పత్తి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

## అబంటి నోరు అదుపులో పెట్టుకో ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు

అబంటి రాంబాబు పై నిప్పులు జరిగిన ఉరవకొండ వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ రాయుడు.



**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అంబంటి రాంబాబు అనుచిత వాక్యాలు చేసినందుకు మంగళవారం నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అబంటి నోరు అదుపులో పెట్టుకో ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు అని అబంటి రాంబాబు పై నిప్పులు చెరిగిన. ఉరవకొండ వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ రాయుడు.మరియు ఉపాధ్యక్షుడు లాల్ స్వామి. ఈ కార్యక్రమంలో మారన్న,కౌకుంట్ల వన్నూరు స్వామి, మంజుల, కొండ,కడదరకుంట తిమ్మప్ప మొదలైన వారు పాల్గొన్నారు.



## మంగళగిరిలో టీడీపీ మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** టీడీపీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గార్లదిన్నె మండల కన్వీనర్ బోలె పాండు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, నార్పల, యల్లనూరు, పుట్లూరు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి ఫిరోజ్ బేగం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రశీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫిరోజ్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక వైద్యులు, సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను మరింత మెరుగుపరచాలని, డెలివరీల సంఖ్యను పెంచడంతో పాటు ఆపరేషన్లు ఓపి సేవలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హరిత, గోవర్ధన్ నాయుడు కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని ఆమె అన్నారు. అలాగే గ్రామాల్లో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ , కమ్యూనికబుల్ డిసీజెస్ కు సంబంధించిన చెక్-అప్స్ విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరికి అభా ఐడి క్రియేషన్, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదు పెంచాలని ఆదేశించారు. ఈ చర్యల ద్వారా ప్రజల ఆరోగ్యసమాచారాన్ని సమగ్రంగా నిర్వహించవచ్చని ఆమె వివరించారు. ఈ సందర్శన సందర్భంగా ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామాల్లో వ్యాప్తి చెందే వివిధ రకాల జబ్బులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ముఖ్యంగా వేసవి కాలంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) నుంచి ప్రజలను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన కార్యక్రమాలపై ఆశా కార్యకర్తలకు సూచనలు అందించారు. ప్రజలకు తగిన ఆరోగ్య సలహాలు అందిస్తూ, అవసరమైన సందర్భాల్లో వెంటనే వైద్య సేవలకు రిఫర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరిత, గోవర్ధన్ నాయుడు, పిహెచ్ఎన్ లక్ష్మీ దేవి, ఏమ్పిహెచ్ఎస్ రామ్ కుమార్, , ఆరోగ్య సిబ్బంది జానకి రామ్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని డా. ఫిరోజ్ బేగం గారు పిలుపునిచ్చారు.

## మోహన్ బాబు యూనివర్శిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

– విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సినీ నటుడు మోహన్ బాబు యూనివర్శిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులను, యూనివర్శిటీ యాజమాన్యం బౌన్సర్లతో కిడ్నాప్ చేయించి, దాడులు చేయడం మానుషమని, అందుకు కారకులైన యూనివర్శిటీ యాజమాన్యం, బౌన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధి కారి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగి శివ మంగళవారం విడివిడిగా విడుదల చేసిన ప్రకటనల్లో డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ మట్టి నమూనాల సేకరణపై శిక్షణా కార్యక్రమం..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం కదిరేపల్లి రైతు సేవ కేంద్రం నందు ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న గ్రామాల్లో మట్టి ఆరోగ్యం పై అవగాహన పెంచేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది ఈ శిక్షణలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ భూమి యొక్క స్థితిగతులను తెలుసుకునేందుకు మట్టి నమూనాలను ఎలా సేకరించాలో వివరించారు ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఏవో తిమ్మప్ప నిర్వహించగా ఎంప్టీ రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించారు ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది యూనిట్ ఇన్చార్జిస్ ఇంటర్న్స్ కమ్యూనికేషన్ ఇంటర్న్స్ తదితరులు పాల్గొన్నారు.





## బీసీ గురుకులం పిలుస్తోంది..

నేటి నుంచి ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. ఆనాటి మహనీయులు కూడా బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసి విద్యాలయాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఆ కోవలోనే మన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు. నేటి నుంచి గురుకులం పిలుస్తోంది. అనగా నేటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను నూతన ప్రవేశాలకు ఐదో తరగతి ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. విద్యార్థులకు బోధనతోపాటు ఉచితంగా పుస్తకాలు ఏకరూప దుస్తులు, వసతి ,పౌష్టికాహారం వంటి అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మెరుగైన విద్య పూర్తిస్థాయి వసతులు ఉండటంతో ఏటా వీటిలో ప్రవేశాలకు పోటీ పెరుగుతోంది. దరఖాస్తు ప్రక్రియ ఈనెల 4వ తేదీ నుంచి మార్చి నెల నాలుగో తేదీ వరకు అందుబాటులో ఉంటుంది ప్రభుత్వా నోటిఫికేషన్ లో తెలియపరిచారు.

# ప్రతి నెల 1 నుండి 15 వరకు డీలర్లు సరుకులు పంపిణీ చేయాలి

## తహశీల్దార్ శ్రీదర్ మూర్తి.

**నార్పల మేజర్ న్యూస్:** మండలం పరిధిలో స్థానిక పిడిఎఫ్ స్టోర్లలో పోర్టబులిటీ కారణంగా ఇతర ప్రాంతాలు, ఇతర గ్రామాలకు సంబంధించిన కార్డు హోల్డర్లు సరుకులు ఎక్కడపడితే అక్కడ నిత్యావసర తీసుకోవడం వలన కొన్ని స్టోర్ల నందు స్టాక్ పూర్తిగా అయిపోయిందని ఇంచార్జ్ తహశీల్దార్ శ్రీదర్ మూర్తి తెలిపారు. ఇలాంటి కార్డుదారులకు అదనంగా సరుకులు సరఫరా చేయుటకు అలాట్మెంట్ రాశామని బియ్యం రాగానే అందరికీ తప్పనిసరిగా పంపిణీ చేస్తామని తహశీల్దార్ తెలిపారు. దీనివల్ల షాపులలో ఉన్న సరుకు అయిపోవడం వలన ఆ చుట్టుపక్కల ప్రజలకు డీలర్లు ఇవ్వలేకపోతున్నారు. విషయం తెలియక కార్డుదారులకు తమ బియ్యం పోయాయని అసత్యప్రచారం జరుగు తోందని తహశీల్దార్ తెలిపారు. కొన్ని స్టోర్లలో కొంత బఫర్ స్టాకు సమస్యగా ఉందన్నారు. బఫర్ ని బట్టి ఆ స్టోరుకు సరుకులు సరఫరా అవుతాయని తెలిపారు. ముఖ్యంగా డీలర్లు కార్డుదారులకు 1 తేదీ నుండి 15 తారీకు వరకు బియ్యం తప్పని సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రజలు ఈ విషయం ప్రజలు తెలుసుకోవాలన్నారు. 3 తేదీ లోపే బియ్యం అయిపోతాయని పోటీపడుతున్నారని, ప్రతినెల 1వ తారీఖు నుండి 15వ తారీకు వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్డుదారులు ఎవరు భయపడాల్సిన పనిలేదని ప్రతి కార్డుకు రావలసిన బియ్యం తప్పనిసరిగా పంపిణీ చేస్తామన్నారు. ఈ సరుకును కార్డుదారులు పోర్టబుల్ సిస్టంలోనైనా తమకు సంబంధించిన డీలర్ల వద్ద పొందవచ్చునన్నారు కార్డుదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మూడు నెలలు కంటిన్యూగా నిత్యవసర సరుకులు తీసుకోకపోతే కార్డు హోల్డ్ లో పడుతుందే తప్ప డిలీట్ కాదని తెలిపారు. తమ సిబ్బంది ఇప్పటికే నార్పల అన్ని స్టోర్లను పరిశీలించారని ఐదు స్టోర్లలో సరుకులు పూర్తి అయ్యాయని ఆ స్టోర్లలో మిగిలిన కార్డుదారులకు సరుకును త్వరలోనే తెప్పించి పంపిణీ చేస్తామని తహశీల్దార్ శ్రీదర్ మూర్తి తెలిపారు. కేవలం ఇప్పుడు 5 స్టోర్లలో సరుకు ఉందని ఆ హాస్టల్లో సరుకులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. కార్డుదారులు ఎవరు తమకు నిత్యవసరకులు రావని అపోహ పడవద్దని తెలిపారు. తప్పనిసరిగా వారి సరుకులు వారికి అందిస్తామన్నారు. పోర్టబిలిటీ కారణంగానే ఆయా స్టోర్లలో సరుకులు పూర్తయ్యాయన్నారు. వేలిముద్ర లేనిదే బియ్యం ఎవరికి ఇవ్వబడవని దీని ద్వారా ప్రతి కార్డుదారునికి న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే 30 కింటాలు అదనంగా నార్పలకు కావాలని ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఏ షాపుల్లో సరుకులు అయిపోయాయో ఇంకా కార్డుదారులు మిగిలి ఉంటే వారందరికీ సరఫరా చేస్తామని తెలిపారు. ప్రతి డీలరు ప్రతి కార్డుదారునికి 1 నుండి 15వ తారీకు వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తీరాలని తహశీల్దార్ శ్రీదర్ మూర్తి ఆదేశించారు. కాటుదారులు ప్రతినెల మూడో తేదీ దాటితే సరుకు రాదేమోనని అపోహాలు పడుతున్నారని అది కేవలం అసత్యం మాత్రమే తెలిపారు. స్టోర్లలో అవకతవకలు జరిగే ఆస్కారం లేదని బియ్యం ఎక్కడ పంపిణీ చేసింది బఫర్ లోనైనా, లేదా వేలిముద్ర లో తెలుస్తుందని కార్డు దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాహశీల్దార్ శ్రీదర్ మూర్తి భరోసా ఇచ్చారు...



# విద్యార్థులకు కంటి పరీక్షలు చేసిన వైద్యులు

**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** వైద్యులుప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రంలోని గురుకుల పాఠశాల కేజీబీవీ, జడ్పీ హైస్కూల్ పాఠశాలలోని విద్యార్థులకు కంటి వైద్యనిపుణులు వెంకటరమణ కంటి పరీక్షలు చేయడంతో దృష్టిలోపంతో బాధపడుతున్న 40 మంది పాఠశాల విద్యార్థులు బయటపడగా మంగళవారం వైద్యాధికారి రాజేష్ కుమార్ చేతుల మీదుగా వారందరికీ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కంటికి సంబంధించిన జబ్బులు రాకుండా ముందు జాగ్రత్తగా కంటి చూపు మందగించకుండా ఆకుకూరలు గుడ్డు పాలు కూరగాయలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఎస్ఓ సౌజన్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, పి హెచ్ ఎన్ ఆది బయమ్మ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్ ఉపాధ్యాయులు సంగీత, మంజుల, సరిత విద్యార్థులు పాల్గొన్నారు.





# ముగిసిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్..

**అనంతపురం మేజర్ న్యూస్ :** 2100కు పైగా హాజరైన ప్రభావవంతమైన శ్రోతలను, మూడు నగరాల్లో ఆకట్టుకున్న బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, డిజైనర్లు, సెలబ్రిటీలు, సాంస్కృతిక టేస??ట్మకర్లు, ఫ్యాషన్ లీడర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు ఇంకా మీడియాలల సమ్మేళనాన్ని జాగ్రత్తగా కూర్చి ఆతిథ్యం వహించింది. తద్వారా స్థాయిని సాంస్కృతిక గమ్యానికి మించిన ఉన్నత స్థానానికి పటిష్టపరుచుకుంది. టూర్ పరిసమాప్తమైన తరుణంలో, అద్భుతమైన షోకేసులకు నిర్వహించింది. మార్గదర్శకత్వం కోసం ఫ్యాషన్ ఎదురుచూస్తూ కూర్చోలేదన్న స్పష్టమైన ఉద్దేశ్యాన్ని ఇది స్థాపించింది. ఫ్యాషన్లో దిశను నిర్దేశిస్తూ బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్లో ఇది ముందుకు కదులుతుంది.



# ఇంటర్ ప్రాక్టికల్స్ కు పలువురు గైర్హాజరు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలకు ఉదయం జనరల్ విద్యార్థులు 2819 గాను 2770 మంది హాజరు కావడం జరిగినది, 49 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1085 గాను 985 మంది హాజరు కావడం జరిగినది, 100 మంది గైర్హాజర్ కావడం జరిగినది. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2634 గాను 2585 మంది హాజరు కావడం జరిగినది, 49 మంది గైర్హాజర్ కావడం జరిగినది. ఒకేషనల్ విద్యార్థులు 881 గాను 851 మంది హాజరు కావడం జరిగినది. 30 మంది గైర్హాజర్ కావడం జరిగినది. కన్వీనర్, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 4 పరీక్షాకేంద్రాలను, జిల్లా వృతి విద్యా శాఖాధికారి గురువయ్య చెట్టి 5 పరీక్షాకేంద్రాలను పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 8 పరీక్షాకేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 9 పరీక్షాకేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగినదని, ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించడం జరిగినదిని, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం. వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గుడ్డు కొనలేం..!

## –మండలంలో రికార్డు ధర రూ.8 నుంచి 9 రూ.

## –డిమాండ్ కు తగ్గిన సప్లై లేకనే...

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండలంలో గుడ్డు ధరలు రికార్డు బద్దలు కొడుతున్నాయి రిటైల్ మార్కెట్ లో ఒక గుడ్డు ధర రూ.8.00 లు చేరింది. వైద్యులు ఎన్నో పోషకాలు ఉండే గుడ్డు రోజుకోకటి తినాలని సూచిస్తే పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రస్తుతం అందుబాటు లో గుడ్డులేదు.గతనెలలో పది రోజుల క్రితం 30 గుడ్ల కేస్ ధర రూ.180 ఉండగా, తాజాగా రూ. 240కి పెరిగింది. గుడ్లు తీసుకొందామని దుకా ణాల వద్దకు వెళ్లితే ఊహించని ధరలు వ్యాపారు లు చెబుతున్నారు. దీంతో పేదలు కొద్ది రోజులు గుడ్డు తినేందుకు దూరంగా ఉండేందుకు సిద్ధమై య్యారు.అధిక ధర తో మధ్యాహ్న భోజనం, ఇతర ప్రభుత్వ హాస్టళ్లలో గుడ్డు వడ్డించడం నిర్వాహ కులకు ఆర్థిక భారం పడుతోంది. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని కొన్ని దుకాణాల్లో మాత్రం విని యోగదారులకు రూ.9 చొప్పున అమ్మకాలు చేసి జేబులు నింపుకుంటు న్నరనే విమర్శలు ఉన్నాయి. ఎక్కువ సంఖ్యలో వినియోగించ డంతో ధరలు అమాంతం పెరిగినట్లు ప్రచారం జరుగుతోంది. సాధారణంగా ప్రతి సంవత్సరం కోళ్ల ఫారాల్లో చలి పెరగడ తో గుడ్ల ఉత్పత్తి 50 శాతానికి పడిపోతుంది. దీంతో పాటు గత సీజన్లో ఫారాల్లో ఉన్న కోళ్ల బ్యాచ్ల ను చాలామంది నిర్వాహకులు తొలగిం డంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపో యిందని వ్యాపారులు వెల్లడించాడు.

# వైఎస్ఆర్సిపి నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం దారుణం.

## – సమన్వయకర్త ఈరలక్కప్ప.

**మడకశిర, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో తిరుమల లడ్డు వివాదం లో భాగంగా వైయస్ఆర్ సీపీ నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం దారుణమని వైయస్సార్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎస్సై లావణ్య కు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ, రాజకీయ స్వలాభం కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఎంతటికైనా దిగజారుతాడన్నారు. కలియుగ దేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు పై కూడా అసత్యపు ఆరోపణలు చేసిన వ్యక్తి ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయడే నన్నారు. హిందూవులను జగన్ మోహన్ రెడ్డికి దూరం చేయాలని కూటమి నాయకులు తిరుమల లడ్డూ పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు జంతువుల కొవ్వు కలిపాడని జగన్ మోహన్ రెడ్డి పై నిందలు వేయడం సరికాదన్నారు.ఎన్ డి డి బి ల్యాబ్ రిపోర్ట్ తేలిన తర్వాతే ప్రకటించానన్న చంద్రబాబు నాయుడు మాటల్లో వాస్తవం లేదన్నారు.ఎన్ డి డి బి ల్యాబ్ కు పంపించిన శాంపిల్ ఎవరి హయాంలో తీసిందో చంద్రబాబు నాయడే సమాధానం చెప్పాలన్నారు.కూటమి హయాంలో తీసిన శాంపిల్స్ కి జగన్ మోహన్ రెడ్డి హయాంలో కల్తీ ఉందని బాబు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎటువంటి సాక్ష్యాలు ఆధారాలు లేకుండానే నిరాధారణమైనటువంటి ఆరోపణలు జగన్ మోహన్ రెడ్డి పై చేయడం దారుణమన్నారు. హిందూ మనోభావాలు దెబ్బ తింటుంటే లోతుగా దర్యాప్తు చేయాలంటూ సుప్రీం సిట్ వేసిందని,సంపూర్ణమైన దర్యాప్తు తర్వాత సీబీఐ సిట్ ఏ జంతువు కొవ్వు కలపలేదని స్వయంగా సుప్రీంకోర్టు నిర్ధారణ చేసిందన్నారు.తిరుమల లడ్డులో కల్తీ జరిగిందన్న చంద్రబాబు చార్జ్ షీట్ లో అప్పటి టీటీడీ పాలకుల పేర్లు, వైయస్ఆర్ సీపీ నాయకుల పేర్లు ఎందుకు లేవని ఆయన ప్రశ్నించారు. అసత్యమైన ఆరోపణలను ప్రజలకు చేరవేస్తున్న కూటమి నాయకులు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. అంబటి రాంబాబు. విడుదల రజని, జోగి రమేష్ పై టీడీపీ నాయకులు కట్టెలు రాళ్లతో దాడులు చేయడం దుర్మార్గపు చర్య గా ఆయన పేర్కొన్నారు.



గ్రంథాలయ చైర్మన్ మహిళ నీచమైన భాషలో మాట్లాడుతుంటే ఆమెపై ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. దాడులు జరిగిన వారిపైన ఆర్థికంగా నష్టపోయిన వారిపైన కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయని పోలీస్ వ్యవస్థ చిరస్థాయిగా ఉంటుందని, అటువంటి పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ న్యాయం వైపు నిలబడాలని సమన్వయకర్త ఈర లక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వైసీ గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి,, ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, బూత్ కమిటి అధ్యక్షులు మల్లికార్జున, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి మరియు మండల, పంచాయతీ అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ వీసీ ఆచార్య సుదర్శన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎండి నాగభూషణం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు జన్మదిన సందర్భంగా యూనివర్సిటీ లో ని పలువురు ఉద్యోగులు భారీగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎండీ నాగభూషణం, ఎన్ టి ఎస్ ఎ మాజీ అధ్యక్షులు, ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ జాతీయ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. వైస్ ఛాన్సెలర్ పదవి చేపట్టి, అనతి కాలములో ఉద్యోగులకి టీచింగ్, నాన్ టీచింగ్ రిటైర్ ఉద్యగులు, పెన్షనర్లకు సకాలములో డి ఎ, అరియర్స్, టీచింగ్ వాళ్ళకి సీనియర్ ప్రొఫెసర్లకు ప్రమోషన్లు, నాన్ టీచింగ్ వాళ్ళకి ప్రమోషన్లు విద్యార్థులు లకి నాణ్యమైన విద్యను అందిస్తూ.. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జేఎన్టీయూఏ అన్ని రకాల అభివృద్ధి పథం లో నడిపిస్తున్న విజనరీ లెజెండ్ ఆచార్య సుదర్శన్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రొఫెసర్లు నాన్ టీచింగ్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పెన్షనర్లు, శుభాకాంక్షలు తెలిపారు.

# సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

-అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన

-ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి అరుణకుమారి



రాప్తాడు మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పక తెరిచి ఉంచాలని, అంగనవాడి సిబ్బంది సమయ పాలన పాటించకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని ఐసీడీఎస్ ఇన్చార్జి పిడి అరుణకుమారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ప్రసన్నాయపల్లిలోని అంగన్వాడి కేంద్రాన్ని సిడిపిఒ ఉమాశంకరమ్మతో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పి డి అరుణ కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన చేస్తారని, తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు. మూడు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను విధిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఇక్కడ ఆటపాటలతో కూడిన విద్యతోపాటు సకాలంలో పౌష్టికాహారం అందించి ఆరోగ్యకరంగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోషక విలువలు ఉన్న ఆహారం అందించడం ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తలెత్తదని పేర్కొన్నారు. అంగన్వాడి సిబ్బంది అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల్లాగా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్న పిల్లలకు తొలి పాఠశాలలు అని, ఇక్కడ వారికి విద్యా బుద్ధులతో పాటు క్రమశిక్షణతో మెలిగే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని సూచించారు. టి హెచ్ ఆర్ ప్రతి ఒక్కరికి ఇన్ టైంలో అందేలా చూడాలన్నారు. యాప్ లలో చేయవలసిన సమాచారాన్ని నిర్ణయిత గొడవలోగా పూర్తి చేయాలన్నారు. ఆర్ ఎల్ ఎం వీడియోస్ ను పిల్లలకు చూపాలన్నారు. **బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు** చిన్నారులకు బాల్యవివాహాలు చేయవద్దని అలాకాకుండా ఎవరైనా తల్లిదండ్రులు చిన్నారులకు బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇంచార్జ్ పిడి అరుణకుమారి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేయడం వలన అనేక సమస్యలను బాలికలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆడపిల్లలకు 18 ఏళ్ళు, అబ్బాయిలకు 21 ఏళ్ళు పూర్తి అయిన తర్వాతనే పెళ్ళిళ్ళు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే1098కు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు చేసిన వారికి బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 ప్రకారం రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవాణి, అంగన్వాడి కార్యకర్తలు సూర్య కళ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నోటా విలువలబడి మాట

విలువలబడిలపై ప్రశంసాలు కురిపించిన సీఎం... థాంక్యూ సీఎం సార్



కుందుర్పి (మేజర్ న్యూస్) : విలువలబడులు పనితీరుపై రాష్ట్రముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేయడంతో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ గాయకుడు లెనిన్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులకు విద్యతోపాటు నైతికవిలువలు,సామాజిక బాధ్యతను నేర్పిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దు తున్న విలువల బడులను గుర్తించి మొదటి దశలో కుప్పం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల వ్యాప్తంగా నూ,తరువాత దశలో రాష్ట్ర వ్యాప్తంగా విలువల బడుల ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీనారాచంద్రబా బు నాయుడు ప్రకటించటంతో పట్ల ఆయనకు సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్, విలువలబడులు తరఫున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు పత్రికల ద్వారా ప్రజా గాయకుడు, విలువల బడుల వ్యవస్థాపకుడు ఎస్.కె. లెనిన్ బాబు తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో విలువలబడి స్టాల్ ను సందర్శించి విలువలబడి కరదీపికను ఆవిష్కరించారని,ఈ సందర్భంగా విలువలబడులు ప్రగతి గురించి తనతో పాటు ,విలువలబడి విద్యార్థులతో అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తంచేశారన్నారు.. విద్యార్థులను మంచి మార్గంలో నడిపిస్తున్న విలువల బడులను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలియజేశారని లెనిన్ బాబు పత్రికలకు తెలిపారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త, రక్తపోటు పరీక్షలు

హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యం సంఘసేవలే కాకుండ ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమని గ్రహించి మహాత్మా గాంధీ మైదానం నందు పాద చారులకు అవగాహన కల్పించెందుకు మంగళవారం నాడు రక్తపరిక్ష , రక్తపోటు పరిక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో సుమారు 142 మంది ఈ సేవలు ఉపయోగించుకున్నారు. హిందూపురం మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున కుడా ఈ సేవలు ఉపయోగించుకొని రొటరీ క్లబ్ సంస్థసభ్యులను అభినందించారు. ఇలాంటి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విశ్రాంతి వైద్యులు డా.టి. స్. దివాకర్, డా. డి. సి. వెంకటరమణ, కంటి వైద్య నిపుణులు గోవర్ధన్ రెడ్డి, సుబ్బారావు, ఫిజియో తెరేపిస్ట్ వెంకటరమణ గార్లు తమ సేవలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, శ్రీ సత్య సాయి జిల్లా సహాయ గవర్నర్ నంబూరి సుమంత్ ,రోటరీ క్లబ్ సభ్యులు వరదరాజు, శ్రీనివాసులు, అరుణ్ కుమార్, నారాయణ, పవిత్ర, రమేష్, గోపాల కృష్ణ, జగదీష్, విద్యా, విజయ్, స్వాతి పాల్గొన్నారు.



# ధర్మవరం లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సెలెక్షన్స్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: ధర్మవరం లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సెలెక్షన్స్ లో భాగంగా సబ్ జూనియర్ బాలబాలికల జట్లు ఎంపిక చేసినట్లు జిల్లా కార్యదర్శి జింక ఉదయ్ కిరణ్ తెలిపారు. ధర్మవరం బాలుర కళాశాల మైదానం లో నిర్వహించి ఈ ఎంపిక ప్రక్రియలో 80 మంది ప్లేయర్స్ పాల్గొన్నారు. అనంతపురం లోని ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో బాలబాలికలు అమృత లక్ష్మి, వినీత్, ఎండీ ఆసిఫ్ జోనల్ ఇంచార్జ్ శివకుమార్ ప్రిన్సిపాల్, లక్ష్మీదేవి, వైస్ ప్రిన్సిపాల్ రవి చంద్ర, మేనేజ్మెంట్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. పీ ఈ టీ లు అజిత్ కుమార్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పన్నులు సేకరించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటా : డిపిఓ సమత

ప్రతి కార్యదర్శి స్థానికంగా ఉండాల్సిందే



లేపాక్షి మేజర్ న్యూస్ : చిలమత్తూరు, లేపాక్షి మండల పంచాయతీ కార్యదర్శులతో డిస్టిక్ పంచాయతీ అధికారి సమత మంగళవారం నాడు సమావేశం నిర్వహించారు , ఈ సమావేశము నందు పంచాయతీ కార్యదర్శులతో ఆమె మాట్లాడుతూ ఇంటి పనులు సేకరించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటానని ఆగ్రహం వ్యక్తం చేశారు, అదేవిధంగా ప్రతి పంచాయతీ కార్యదర్శి స్థానికంగా ఉండాల్సిందేనని ఆమె సూచించారు, ప్రతిరోజు ఉదయం చెత్త సేకరణ విషయంలో కూడా కొంతమంది అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆమె పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ ఇలా మరోసారి జరిగితే ఇకపై చెప్పేది ఉండదు అంటూ చర్యలు తీసుకుంటానని తెలిపారు, ప్రతి ఒక్క అధికారి సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్ , చెత్త సంపద కేంద్రాల్లో వీటిని ఉపయోగించాలని తెలిపారు, లేపాక్షి మండల వ్యాప్తంగా ఒక పంచాయతీ తప్ప మిగిలిన పంచాయతీల్లో ఇంటి పన్నులు సేకరించడంలో పంచాయతీ కార్యదర్శులు అలసత్వం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జరిగింది ఒకటి ప్రచారం అయింది మరొకటి

-గంజాయి బ్యాచ్ అంటూ వీడియో వైరల్ కావడంతో ఎస్పీ సీరియస్

-వివరాలు వెల్లడించిన సిఐ శ్రీహర్ష



రాప్తాడు మేజర్ న్యూస్: జరిగింది ఒకటైతే సామాజిక ఇతర మీడియాలో ప్రచారం జరిగింది మరొకటి అని గంజాయి బ్యాచ్ అంటూ వీడియో వైరల్ కావడంతో ఎస్పీ సీరియస్ కావడంతో పోలీస్ యంత్రాంగం రంగంలోకి అసలు నిజాలను వివరాలతో సహా సిఐ శ్రీహర్ష స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం 44 నెంబర్ జాతీయ రహదారిపై ముగ్గురు మైనర్ అబ్బాయిలు ద్విచక్ర వాహనంపై ఒంటిమీద చొక్కా లేకుండా ఫీట్లు చేయడంతో కొంతమంది వాహనదారులు గంజాయి బ్యాచ్ అంటూ ఒక వీడియోని సామాజిక మాధ్యమాలలో వక్రీకరించి పోస్ట్ చేశారు. ఈ విషయం జిల్లా ఎస్పీ జగదీష్ సీరియస్ గా తీసుకొని పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ వీడియో పై లోతుగా విచారణ చేశామని వివరాల మేరకు అనంతపురం నగరం రాణి నగర్ కు చెందిన ఆరుగురు మైనర్లు బుక్కరాయసముద్రం తేరుకు వెళ్లి రెండు ద్విచక్ర వాహనాల్లో రాప్తాడు సమీపంలోని జాతీయ రహదారి పైకి వెళ్లారు. అక్కడ నుండి అయ్యవారిపల్లి వద్ద ఉన్న వంకలోకి ఈదులాడేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒక మైనర్ బాలుడు అత్యుత్సాహంతో తన షర్టును పూర్తిగా విప్పేసి జాతీయ రహదారిపై డ్రైవ్ చేస్తూ వెళ్తున్నాడు. అటుగా వెళు తున్న గుర్తుతెలియని వ్యక్తి షర్టు విప్పేసి డ్రైవ్ చేస్తున్న దాన్ని వీడియో తీశాడు. ఇది గమనించిన మైనర్లు తమను ఎందుకు వీడియో తీస్తామంటూ వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో హర్ట్ అయిన సదరు వ్యక్తి అర్ధ నగ్నంగా ఉన్న వీడియోని చిత్రీకరించి గంజాయి బ్యాచ్ అంటూ వక్రీకరిస్తూ గంజాయి కట్టడిపై పోలీసులు చర్యలు తీసుకోలేదంటూ వీడియోని సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది. ఇదే నిజమని కొందరు వీడియోని వైరల్ చేయడంతో క్రాస్ చెక్ చేసుకోకుండా కథనాలు కూడా రాశారు. మైనర్లు వాహనాలు నడపడం , త్రిబుల్ రైడింగ్ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా స్టీట్లు చేయడంపై రాప్తాడు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని వాస్తవాలను వక్రీకరించి అసత్యాలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు .

# తంబాలహట్టి రోడ్డును పరిశీలించిన పి ఆర్ డి ఈ ఈ మురళీమోహన్

అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం నందు జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన పెనుగొండ ఈ ఈ డాక్టర్ బి మురళీమోహన్. అనంతరం అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక సొంత గ్రామం తంభాలహట్టి రోడ్డు కోరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా హేమావతి నుంచి గునేహళ్లి వరకు వయ తంబాల హట్టి 6. 50 కోట్లు తో మంజూరు అయినటువంటి విషయం తెలిసిందే. అందులో భాగంగా రోడ్డు పనులను పరిశీలించి నాణ్యత విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ ఎం వెంకటేషులు, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌కు పితృ యోగం



అమరపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 03: మండల పరిధిలోని నాగోన పల్లి గ్రామం నందు భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు రమేష్ తండ్రి శివైక్యం చెందిన విషయం తెలుసుకొన్న బిజెపి నాయకులు ఎన్ఆర్ హనుమంతరాయప్ప మరియు మడకశిర సింగల్ విండో డైరెక్టర్ బిజెపి నాయకులు చంద్రశేఖర్ పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ పూలమాలలు వేసి భగవంతున్నీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మెలవాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్వైజర్ రవీంద్ర కు ఘనంగా సన్మానించిన కూడేరు పి హెచ్ సి వైద్యాధికారులు, సిబ్బంది





**కూడేరు మేజర్ న్యూస్:-** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు నుండి ఏ రవీంద్ర హెల్త్ సూపర్ వైజర్ నుండి పదోన్నతి పొంది ఆరోగ్య విస్తరణాధికారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముద్దనయనపల్లి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం, కూడేరు పి హెచ్ సి వైద్యాధికారులు మరియు సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ... కూడేరు ఆరోగ్య కేంద్రంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు, అలాగే గణతంత్ర దినోత్సవం లో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న డాక్టర్ ఉషారాణి ను కూడేరు మండల ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. అలాగే డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కుమారి బాయి ను అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యన్ జి ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ డి చంద్రమోహన్, ఏ పి జి ఇ ఏ జిల్లా ఉపాధ్యక్షులు జి నాగేశ్వరయ్య, వేమారెడ్డి, కే వెంకటరమణ, సుధాకర్, మరియు మలేరియా ఉపవిభాగం ఆఫీసర్ శ్రీ మద్దయ్య, నూరబాషా శ్రీధరమూర్తి సూపర్ వైజర్స్ మరియు వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఆశా డే ర్యాలీ



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల కేంద్రంలో మంగళవారం ఆశ డే సందర్భంగా ప్రాథమిక అరోగ్య కేంద్రంలో డా చల్లా శ్రీలక్ష్మి వైద్యాధికారి, బొమ్మనహాల్ గౌరవ సర్పంచ్ ఆధ్వర్యంలో స్పర్శ్ కుష్ఠ వ్యాధి నివారణ కార్యక్రమం జరిగింది. జనవరి 30వ తేదీ నుండి 13వ తేదీ వరకు గాంధీ వర్ధంతి రోజు ఈ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించారు. అందులో భాగంగా బొమ్మనహాల్ ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశ డే రోజు నిర్వహించడం జరిగినది. కలెక్టర్ సందేశాన్ని గ్రామ ఉపాధ్యాయుడు శివ రాజ్ చదివి వినిపించారు. సర్పంచ్ సందేశాన్ని సర్పంచ్ లాలు స్వామి చదివి వినిపించారు. స్పర్శ్ ప్రతిజ్ఞ అంగన్వాడీ కార్యకర్త లీలావతి పలికించడం జరిగింది. డా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని తెలియజేశారు. అలాగే ఈ నెల 17వ తేదీన ప్రతి అంగన్వాడీ చిన్నారులకు, స్కూల్ లు, కాలేజీ ల పిల్లలకు 1 సం నుండి 19 సం పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అల్బెండాజోల్ మాత్రలు వేయబడిననీ ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, అంటు వ్యాధులు రాకుండా ప్రతిఒక్కరూ, హ్యాండ్ వాష్ మలవిసర్జన తరువాత భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ఈశ్వరయ్య, పి. హెచ్. ఎన్ చిలకమ్మ, హెల్త్ సూపర్వైజర్ రుక్మిణి, మలేరియా అధికారి భీమా ఏ. ఎన్. ఎం లు ఏం. ఎల్. హెచ్ పి లు ఆశ కార్యకర్తలు రిడ్స్ (ఎయిడ్స్) కార్యకర్తలు సావిత్రమ్మ, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీ, మట్టి పరీక్షలపై విద్యార్థినులకు అవగాహన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశానికి వ్యవసాయం వెన్నెముక లాంటిదని, డ్రోన్ టెక్నాలజీ, మట్టి పరీక్షల కోర్సులు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడతాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మంగళవారం డ్రోన్ టెక్నాలజీ, మట్టి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులు అత్యంత అవసరమని గుర్తు చేశారు. ఇందులో భాగంగా రెండు సర్టిఫికెట్ కోర్సులను లాంచనంగా ప్రారంభించారు. మొదటి కోర్సుగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థులు కోసం ఐదు రోజుల డ్రోన్ టెక్నాలజీ సర్టిఫికెట్ కోర్సులు 50మంది విద్యార్థులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రీ, బయోలాజికల్ సైన్స్ విద్యార్థుల కోసం రెండవ కోర్సులో భాగంగా మట్టి పరీక్షల పై సర్టిఫికెట్ కోర్సు 50 విద్యార్థినులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ బి. వెంకటరాముడు మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సు విద్యార్థినులలో నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని గుర్తు చేశారు. ఎరిస్ అగ్రికల్చరల్ కంపెనీ జోనల్ మేనేజర్ శ్రీనివాసులు నాయుడు, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ రమేష్ విద్యార్థినులకు కోర్సుల విధానం, వాటి ప్రయోజనాలు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపై స్పష్టత ఇచ్చారు. రాపోర్టర్ సుధాకర్ మాట్లాడుతూ కళాశాలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా సహకార అందించాలని అగ్రికల్చరల్ కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, నాగేంద్ర, గాయత్రి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## ఫార్మసిస్టుల సమీక్ష సమావేశం..



**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలోని 45 పీహెచ్ సి లు, యూపీహెచ్ సి ల లో పనిచేస్తున్న ఫార్మసిస్టుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఫార్మసిస్టులందరూ తప్పకుండా ఈ ఔషధ 100 శాతం చేయాలని వ్యాక్సిన్ కు సంబంధించి, అందరూ ఆన్లైన్లో ఖచ్చితంగా అప్లోడ్ చేయాలని, మెయిన్ స్టోరీ డ్రగ్స్ కు సంబంధించి స్టాక్ రిజిస్టర్లు అన్నీ కూడా ఎంట్రీస్ ఉండాలి, స్టాక్ రిజిస్టర్లు అన్నీ కూడా అప్డేట్ లో ఉండాలి సరిగా మైంటైన్ చేయకపోతే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని డి ఎం హెచ్ ఓ డాక్టర్ దేవి హెచ్చరించారు. అనంతరం ఫార్మసీ ఆఫీసర్స్ క్యాలెండర్స్ డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే ఈ మధ్యనే పీటీసీ లో ఫార్మసీ ఆఫీసర్ గా పనిచేస్తూన్న జక్కల మాధవ అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఫార్మసిస్టులు, జిల్లా వైద్యాధికారి ఘనంగా సన్మానించారు. ఇందులో అధికారులు డిఎంహెచ్వో భ్రమరాంబ దేవి, డిపిఎంఓ శ్రీనివాస్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మనోహర్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్లు జిల్లా కార్యదర్శి శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, గుంతకల్ ఎన్జీవోస్ ప్రెసిడెంట్ సంపూర్ణేష్కర్, అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లాలో ఉన్న ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.



## విధులకు చేరిన ఆరోగ్య కార్యకర్తలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** 2024 డిసెంబర్ 5వ తేదీన ఉమ్మడి హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 730మంది ఆరోగ్య కార్యకర్తలను తొలగించడం జరిగిందని తొలగించబడిన ఆరోగ్య కార్యకర్తలు సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించి గత సంవత్సరశీ అక్టోబర్ 28వ తారీకు తొలగించబడిన ఆరోగ్య కార్యకర్తల నియామకం సరైనది కాదని ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. ఈ నియమకాలకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలపటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ఐటి శాఖ మంత్రి, జి ఓ నెంబర్ 96, ద్వారా పునర్నియామకానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ, నియామక ఉత్తర్వులు డాక్టర్ శ్రావన కుమార్ కి నియామక ఉత్తర్వులు మంగళవారం అందజేశారు. బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రం పరిధిలో పరిధిలో వెంకటరమణ, గోవర్ధన్, నాగేంద్ర కుమార్ ల నియామకం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి

### - ఎంఈఓ 2 తిమ్మప్ప



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. మంగళవారం మండలంలోని రాగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను పరిశీలించారు. తక్కువ మార్కులు పొందిన విద్యార్థులతో మాట్లాడి రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేయాలని భోజన నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉత్తమ అవార్డు పొందిన రామ్మోహన్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో బిపిఎం పోస్టల్ శాఖలో విధులు నిర్వహిస్తున్న జి రామ్మోహన్ కు ఆర్ పి ఎల్ ఐ, పి ఎల్ ఐ, ఇన్సూరెన్స్ పాలసీలను అత్యధికంగా చేయించడంతో హిందూపూర్ డివిజన్, ధర్మవరం సబ్ డివిజన్, కింద తనకు అవార్డు లభించిందని అన్నారు. హిందూపురం పోస్టల్ కార్యాలయం ఏడి రవి శేఖర్ రెడ్డి, భాష, ఐపి రాజేష్ వీరి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఎంజి ఏడి రవి శేఖర్, మాట్లాడుతూ పోస్టల్ ఇన్సూరెన్స్ భీమా పథకాలను మరింత క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రామ్మోహన్ మాట్లాడుతూ ఈ అవార్డుతో నా వృత్తి పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోస్టల్ శాఖ అధికారులు పాల్గొని రామ్మోహన్ను అభినందించారు.

## విద్యార్థినులకు కంటి అద్దాలు పంపిణీ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లాలో అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమందేపల్లి మండల పరిధిలోగల కేజీబివి పాఠశాలలో 42 మంది విద్యార్థినులకు వైద్యాధికారి ఓంకార్ చేతులమీదుగా ఉచిత కంటి అద్దాలను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు రామ్మోహన్ రెడ్డి , పర్యవేక్షకులు పార్వతి, రవీంద్ర, ఆరోగ్య కార్యకర్తలు షాజహాన్, రాజశేఖర్, చంద్ర, ఏఎన్ఎమ్ లు ఆయేషా, గంగమ్మ, ఎస్ ఓ అనిత, ఆశా గంగరత్న పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలు నిరసన



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు నాయకురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ లోక్ సభ నందు 2026- 27 బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. బడ్జెట్లో అంగన్వాడీ లకు తక్కువ నిధులను కేటాయిం చారంటూ విమర్శిం చారు. సందర్భంగా అని బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి ఐసిడిఎస్ కు అధిక నిధులు కేటా యించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నిధులు కేటాయించకపోవడంపై

## అంగన్వాడి కార్యకర్తలు నిరసన



నల్లమాడ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోఅంగన్వాడి నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంపై మంగళవారం స్థానిక మూడురోడ్ల కూడలిలో అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కేంద్రబడ్జెట్ ప్రతులను చింపివేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ప్రభుత్వ పథకాలను వర్తింపజే యాలని, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మీ నారాయణ, ప్రాజెక్టు లీడర్ రంగమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి, తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### – సిఐటియు



కదిరి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కదిరి పట్టణ కార్యదర్శి బాబ్ జాన్, జగన్మోహన్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు శివ ఫక్రుద్దీన్, మహబూబ్ బాషా, రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లు గా తెచ్చిం దన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. స్వాతంత్రానికి మునుపు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించడం చాలా అన్యాయం అన్నారు. ఈ ప్రమాద కర కోడ్స్కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

### మర్రిమకులపల్లిలో జిల్లా విద్యాధికారి

# కిష్టప్ప పర్యటన



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలోని చిన్నచిన్న రేవు పంచాయితీ పరిధిలోని మరిమేకలపల్లి గ్రామాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి విద్యాసంబంధిత అంశాలపై పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, రాష్ట్ర వైద్య విద్య మరియు ఆరోగ్యశాఖ మాత్యులు సత్త కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మరిమేకలపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామంలో పిల్లలు చదువుకునేందుకు ఒక ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలో ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని మండల ప్రాథమిక పాత పాఠశాల భవనాన్ని, ఎస్సీ కాలనీ ప్రజలతో కలిసి సందర్శించి అక్కడ పాఠశాల ఏర్పాటు చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు.అనంతరం గ్రామస్తులు, విద్యార్థులతో మాట్లాడుతూ వారి అవసరాలు, విద్యాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి, ఉపాధ్యాయులతో గ్యారంటీ ఫౌండేషన్ లెటర్స్, న్యూమరసీ కార్యక్రమాల అమలుపై చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థుల అభ్యాస స్థాయి మెరుగుపడేలా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.తదుపరి మండల విద్యా వనరుల కేంద్రాన్ని కూడా ఆయన తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న విద్యాసంబంధిత కార్యకలాపాలను పరిశీలించారు. రికార్డులు, బోధన సామగ్రి తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారితో పాటు మండల విద్యాశాఖ అధికారులు కృష్ణమోహన్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వేలోతప్పిదాలు

### డమ్మీ ఎల్పీఎంలతో రైతుల భూములకే ముప్పు

## సర్పంచ్ గౌని ప్రభాకర్



కుందుర్పి(మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో చాలా తప్పులు ఉన్నాయని దానివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని నిజ వల్ల గ్రామసర్పంచ్ గౌని ప్రభాకర్ మేజర్ న్యూస్ వద్ద కోపోయారు. రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన రీసర్వే కార్యక్రమం కుందుర్పి మండలంలో ఎస్ మల్లాపురం నిజవల్లి రెవిన్యూ పంచాయతీలో పూర్తి అయింది. రీసర్వే ప్రకారం పట్టాదర పాస్ పుస్తకాలు పంపిణీ జరిగింది.అందులో భాగంగా మంగళవారం నిజవల్లి పంచాయతీ కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలు కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు, తాసిల్దార్ ఓబులేసులు పాల్గొని పంపిణీ చేశారు. రీసర్వే వల్ల రైతులకు న్యాయం జరుగుతుందని, చాలా కాలంగా పేరుకు పోయిన సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రైతులు ఆశిస్తే రీ సర్వేలో అధికారుల నిర్లక్ష్యంతో రైతుల భూములకే ముప్పు వాటిలిందన్నారు.రీసర్వేలో ల్యాండ్ పార్సిల్ మేనేజ్మెంట్ (ఎల్పిఎం )ఆధారంగా చేయాల్సి ఉండగా దాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోకుండా చేశారని ప్రజల ఆరోపిస్తున్నారు.ల్యాండ్ రీసర్వే సమయంలో అధికారులు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు భూములు కూడా నష్టపోతున్నారని ప్రజల నుండి విమర్శలు ఉన్నాయి. డమ్మీ ల్యాండ్ పార్సిల్ మేనేజ్మెంట్లతో సర్వే ముగించడం వల్ల చాలా చోట్ల పొలాలకు, పొలాలకు మధ్య హద్దుల్లో తేడాలు ఉన్నాయని, రహదారులు కాలువలు వంకలు కనిపించకుండా పోయాయన్నారు. తప్పులు తడుపులుగా రీసర్వే చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.పాత ఎల్.ఎం.పి.ఎం రికార్డును పక్కనపెట్టి కొత్త కొలతలు తీయడం వల్లే ఈ ప్రమాదాల కు దారితీదని గ్రామప్రజలు చర్చించుకుంటున్నారు. రీసర్వే సమయంలో తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకుని పాత ల్యాండ్ పార్సిల్ మేనేజ్మెంట్ రికార్డు ప్రకారం కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.



### తాసిల్దార్ ఓబులేసు వివరణ



ప్రభుత్వ అధికారులు నిర్వహించిన రిసర్వే ప్రకారం పాస్ పుస్తకాల పంపిణీ చేశామని ఎవరికైనా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్న, రీసర్వే పూర్తి అయిన తర్వాత డ్రాప్ పట్టా పాస్ బుక్ రైతులకు చూయించి ఈ కేవైసీ చేశామని, డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ పుస్తకాలకు పంపిణీ చేసిన పట్టా పాస్ పుస్తకాల్లో తేడాలు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని సరి చేస్తామన్నారు. ప్రతినెల ఒకటి నుండి తొమ్మిదవ తేదీ వరకు జరిగే రీ సర్వే ప్రక్రియలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

### తిరుపతిలో విద్యార్థి సంఘ నాయకులను

# కిడ్నాప్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### పియస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర



గోరంట్ల, మేజర్ న్యూస్ : తిరుపతి పట్టణంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై ఆందోళన చేస్తున్నటువంటి విద్యార్థి సంఘ నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు బౌన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తిరుపతి పట్టణంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమైన విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, యూనివర్సిటీ నాయకుడు వినోద్ లను దారి మధ్యలో మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు అడ్డుకొని వారిపై దాడి చేసి కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకెళ్లడం దారుణం అని వారు తెలిపారు. మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుండి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతుండటంతో యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమైన సమయంలో ఇలా జరగడం దారుణమన్నారు. యూనివర్సిటీలో జరిగిన తప్పును సరిదిద్దుకోకుండా యూనివర్సిటీ యాజమాన్యం ఇలా దౌర్జన్యాలకు పాల్పడటం సిగ్గుచేటని వారు అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఈ ఘటన వెనుక ఎవరు ఉన్న కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకుంటాం

### ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

### కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద్ రెడ్డి




**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 03:** రెండవ రోజు సాగుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వీబీ గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, గ్రామ్ జి చట్టం పేదల పొట్ట కొట్టే చట్టమని, 125 రోజులు పని కల్పిస్తామని చెప్పే కేంద్రం మాటలు పచ్చి బూటకమని కాంగ్రెస్ చేస్తున్న రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి కొత్తచెరువు మండల ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకుందాం అని ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీని బలోపేతం చేసే దిశగా కమిటీలు ఉండాలి

### నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 03:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కమిటీలు ఏర్పాటు ఉండాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరంలోని 34వ డివిజన్ పరిధిలోని 50,51వ సచివాలయాల పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటు చేసేందుకు స్థానిక నాయకులు నిహార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం,పరిశీలకులు రాజశేఖర్ యాదవ్,డివిజన్ పరిశీలకులు అనిల్ కుమార్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి పుట్టిన పార్టీ అన్నారు.పార్టీ పట్ల అన్ని వర్గాలలోను ఆదరణ ఉందని కమిటీ ల ఏర్పాటు లో పార్టీ పట్ల నిబద్ధత కలిగిన సామాన్యులకు సైతం అవకాశం కల్పించాలని ఆయన సూచించారు.స్థానిక నాయకులు అందరూ సమిష్టిగా కమిటీ లను ఎంపిక చేయాలని సూచించారు.కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి నాయకులు బయన్న,అరవింద్ ,రమేష్ ,నాగేంద్ర,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి సురేష్ జన్మదిన వేడుకలు

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం ఆయన నివాసం వద్ద మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి కోలాహలాల మధ్య వేడుకలను నిర్వహించారు.

### హోరెత్తిన నినాదాలు - మిన్నంటిన సంబరాలు

కోటి సురేష్ తన నివాసం వద్ద పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. "కోటి సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండాలి

ఈ సందర్భంగా హాజరైన మండల నాయకులు మాట్లాడుతూ.. కోటి సురేష్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో స్థానిక మండల నాయకులు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నేతలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేంద్రబడ్జెట్లో ఐసీడీఎస్ అభివృద్ధికి నిధులేవి ?

### సీడీపీఓకు వినతి పత్రం ఇచ్చిన సీఐటీయూ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1వ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) అభివృద్ధిని విస్మరించారని బడ్జెట్ లో నిధులు కెటాయించి, అంగన్ వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. మల్లికార్జున డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ సంస్థ అభివృద్ధి గురించి గాని, ఆ శాఖలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల పెంపుపై గాని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడాన్ని నిరసిస్తూ అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం అంగన్ వాడీ వర్కర్లు అండ్ హెల్పర్ల యూనియన్ తో కలిసి స్థానిక సీడీపీఓ ఏఎల్ పద్మావతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అంగన్ వాడీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ ఏళ్ల తరబడి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. గత సంవత్సరం బడ్జెట్ ప్రసంగంలో దాదాపు 8 కోట్ల మంది పిల్లలు, 2 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు , పాలిచ్చే తల్లులకు అనుబంధ పోషకాహారాన్ని అందించే ఈ పథకానికి పోషకాహార నిబంధనల కోసం వ్యవనిబంధనలను పెంచుతామని ప్రకటించిన ఆర్థికమంత్రి ఆ మాటను విస్మరించారని ఆరోపించారు. అలాగే 4.61 లక్షల అంగన్ వాడీ భవనాల్లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కూడా కల్పించలేదన్నారు. ఐసీడీఎస్ అభివృద్ధిని విస్మరించడాన్ని నిరసిస్తూ ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందమ్మ, మేరీ, కోశాధికారి రాధమ్మ, సెక్టార్ లీడర్లతో పాటు సీఐటీయూ నాయకులు మధు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘం నేతలను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలి..

### విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన..




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృధ్వి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యల తీరు మారకపోవడంతో తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి, మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను వారి దీవచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటన పైన తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చందు, మంజు, ఉమా మహేష్, గిరి, భీమేష్, శివ, వంశీ, భూషణ్, సమీర్, సాయి, రాకేష్, హరీష్, చరణ, పులి, కార్తికేయ, తేజ, బబ్లీ, లోకేష్, సుశ్రీత్, బాబ్జాన్, ప్రశాంత్, కార్తీక్, యశ్వంత్, శివ సాయి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేయడం హేయం

### మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం దౌర్జన్యాలను ప్రతిఘటిస్తాం..

### బీసీవై పార్టీ రాష్ట్ర విద్యార్థి కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తిరుపతి లో మోహన్ బాబు యూనివర్సిటీలో అవినీతిపైన కలెక్టరేట్ దగ్గర విద్యార్థి సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేస్తుండగా దౌర్జన్యంగా విద్యార్థి సంఘం నాయకులను మోహన్ బాబు అనుచరులు కిడ్నాప్ చేయడం హేయమైన చర్య అని బీసీవై పార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సురేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖలో చాలా అవినీతి జరుగుతున్న పట్టించుకోని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లోకేష్ మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతిపై వెంటనే ప్రత్యేక కమిటీతో విచారణ జరిపించి, ఎవరైతే విద్యార్థులు, సంఘం నాయకులు కిడ్నాప్ గురైన వారిని వెంటనే సంరక్షించి మోహన్ బాబు యాజమాన్యంపై కేసు నమోదు చేసి వారి గుర్తింపును రద్దు చేయాలని బి సి వై పార్టీ రాష్ట్ర విద్యార్థి కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఇలాంటి దౌర్జన్యాలకు దుశ్చర్యలకు విద్యార్థి సంఘాల నేతలు భయపడేది లేదని, ఇలాంటివి పునరావృతమైతే ప్రతిఘటన తప్పదని సురేష్ యాదవ్ హెచ్చరించారు.